
# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 18 జనవరి 2026 | 16 పేజీలు



- వేల ఏళ్ల ఆదివాసీ చరిత్రకు,విశ్వాసాలకు మేడారం ప్రతీక
- నిర్లక్ష్యం.. మేడారాన్ని ఊపిరాడకుండా చేస్తోందా...
- ప్రభుత్వ ఆశయాలకు పంచాయతీ అధికారుల సమాధి?
- మేడారంలో ఎగిసిపడుతున్న వ్యర్థాల మంటలు..
- పంచాయతీ అధికారుల నిర్లక్ష్యానికి బహిరంగ సాక్షాలు..
- అటవీ ప్రాంతంలో వ్యర్థాల దహనం నేరమనే చట్టం అధికారులకు తెలియదా...?
- కలెక్టర్‌ను సైతం మాయ చేస్తున్న అధికారులు...
- పంచాయతీ, అటవీశాఖ యంత్రాంగాలపై మంత్రి సీతక్క కలం పోటు పడాల్సిందే.
- సీతక్క కఠిన నిర్ణయాలతోనే మేడారానికి భవిష్యత్తు..

# మంత్రి ఆదేశాలకు నిప్పు పర్యావరణానికి ముప్పు




కోట్లాది మంది భక్తుల విశ్వాసాలకు కేంద్ర బిందువైన మేడారాన్ని విషవాయువుల మబ్బుల్లో ముంచడం భవిష్యత్ తరాల ఆదివాసీల జీవన హక్కులపై నేరుగా దాడి చేయడమేనని పర్యావరణవాదులు హెచ్చరిస్తున్నారు. మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ప్రపంచం మెచ్చేలా మేడారంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ,రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలకు అనుగుణంగా గద్దెల విస్తీర్ణ, శాశ్వత అభివృద్ధి పనులను 100 రోజులలో ఒక రూపానికి తెచ్చిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ శ్రమను సైతం క్షేత్రస్థాయిలో పంచాయతీ, అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యంతో బూడిదగా మార్చేస్తోందన్న ఆగ్రహం మేడారం సమ్మక్క సారలమ్మ భక్తుల్లో వ్యక్తమవుతోంది.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో - ప్రభాత వార్త**

2లో

## మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్‌లు ఖరారు..

మానుకోట మున్సిపాలిటి పీఠం ఎస్టీ జనరల్‌కు ఖరారు..



2లో

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్‌ల కేటాయింపుతో ఉత్కంఠకు తెరపడింది. మహబూబాబాద్ మున్సిపాలిటిలో చైర్మన్ పదవితో పాటు, వార్డు సభ్యులకు రిజర్వేషన్‌లు ఖరారైయ్యాయి. మహబూబాబాద్ మున్సిపాలిటికి ఎస్టీ జనరల్ కేటాయించారు.



6లో

## నేడు మేడారంలో సిఎం పర్యటన..

**1600 మంది పోలీసులతో పటిష్ట భద్రత.**
**డ్రోన్ ఎగరవేస్తే కఠిన చర్యలు : ఎస్పీ ములుగు**

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో - ప్రభాత వార్త : నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి మేడారం పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు ములుగు జిల్లా ఎస్పీ కేకాన్ సుధీర్ రామనాథ్ ఐపీఎస్ తెలిపారు. ఎస్పీ ఆధ్వర్యంలో సమగ్ర భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

## ప్లాస్టిక్ రహిత మేడారం.. అందరి లక్ష్యం కావాలి..

ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షుడు కొర్స నరసింహమూర్తి... ప్లాస్టిక్ విష కౌగిలిలో మేడారమని ఆవేదన..



6లో

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త : దక్షిణ భారత దేశ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం నేడు ప్లాస్టిక్ వ్యర్థాల విష కౌగిలిలో చిక్కుకుందని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కోర్స నర్సింహా మూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. “సేవ్ మేడారం“ నినాదంతో శనివారం మేడారం వీధుల్లో ప్లేకార్డ్స్‌తో ప్రదర్శన నిర్వహించారు.

## మంత్రి ఆదేశాలకు నిప్పు...

# పర్యావరణానికి ముప్పు..

*వేల ఏళ్ల ఆదివాసీ చరిత్రకు,విశ్వాసాలకు మేడారం ప్రతీక*
*అధికారుల నిర్లక్ష్యం.. మేడారాన్ని ఊపిరాడకుండా చేస్తోందా...*
*ప్రభుత్వ ఆశయాలకు పంచాయతీ అధికారులు సమాధి కట్టేశారా..?*
*మేడారంలో ఎగిసిపడుతున్న వ్యర్థాల మంటలు..*
*పంచాయతీ అధికారుల నిర్లక్ష్యానికి బహిరంగ సాక్షాలు..*
*పర్యావరణ పరిరక్షణను జిల్లా పంచాయతీ యంత్రాంగం పరిహాసంగా తీసుకుందా...?*
*అటవీ ప్రాంతంలో వ్యర్థాల దహనం నేరమనే చట్టం అధికారులకు తెలియదా...?*
*కలెక్టర్‌ను సైతం మాయ చేస్తున్న పంచాయతీ, అటవీ శాఖ అధికారులు...*
*పంచాయతీ, అటవీశాఖ యంత్రాంగాలపై మంత్రి సీతక్క కలం పోటు పడాల్సిందే.*
*మంత్రి సీతక్క కఠిన నిర్ణయాలతోనే మేడారానికి భవిష్యత్తు..*

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో – ప్రభాత వార్త.**
కోట్లాదిమంది భక్తుల విశ్వాసాలకు కేంద్ర బిందువైన మేడారాన్ని విషవాయువుల మబ్బుల్లో ముంచడం భవిష్యత్ తరాల ఆదివాసీల జీవన హక్కులపై నేరుగా దాడి చేయడమేనని పర్యావరణవాదులు హెచ్చరిస్తున్నారు. మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ప్రపంచం మెచ్చేలా మేడారంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలకు అనుగుణంగా గద్దెల విస్తీర్ణ, శాశ్వత అభివృద్ధి పనులను 100 రోజులలో ఒక రూపానికి తెచ్చిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ శ్రమను సైతం క్షేత్రస్థాయిలో పంచాయతీ, అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యంతో బూడిదగా మార్చేస్తోందన్న ఆగ్రహం మేడారం సమ్మక్క సారలమ్మ భక్తుల్లో వ్యక్తమవుతోంది.

### వ్యర్థాల మంటలే... అధికారుల నిర్వాకానికి బహిరంగ సాక్షాలు..

మంత్రి ఆదేశాలు మేడారంలో కాగితాలకే పరిమితమయ్యాయా...? అనే ఈ ప్రశ్నలకు సమాధానం వెతకాల్సిన అవసరమే లేదు. మేడారం పరిసర అటవీ ప్రాంతాల్లో నిత్యం ఎగసిపడుతున్న వ్యర్థాల మంటలే అధికారుల నిర్వాకానికి బహిరంగ సాక్ష్యాలుగా నిలుస్తున్నాయని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్లాస్టిక్, గాజు సీసాలు, మద్యం బాటిళ్లు, ఇతర అజీవ వ్యర్థాలను అటవీ ప్రాంతాల్లో నిర్లజ్జగా దహనం చేయడం ఇది కేవలం చట్ట ఉల్లంఘన కాదు.. ప్రభుత్వ ఆదేశాలపై జిల్లా పంచాయతీ అధికారులు, అటవీ శాఖ అధికారులు బహిరంగ తిరుగుబాటుగా కనిపిస్తుందని ప్రజలలో చర్చ జరుగుతోంది. పర్యావరణ పరిరక్షణ అనే మాటను అధికార యంత్రాంగం వ్యంగ్యంగా మార్చేస్తోందన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి.

### అటవీ ప్రాంతంలో వ్యర్థాల దహనం నేరమే కదా...

అటవీ ప్రాంతంలో వ్యర్థాల దహనం నేరమని చట్టం స్పష్టంగా చెబుతున్నా పంచాయతీ, అటవీ శాఖల అధికారులు మాత్రం చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఈ మంటల నుంచి వెలువడుతున్న విషవాయువులు అడవులను నాశనం చేయడమే కాదు.. నీటివనరులను కలుషితం చేస్తూ, ఆదివాసీల ఆరోగ్యంపై నెమ్మదిగా విషబీజాలు చల్లుతున్నాయి. ఇది అభివృద్ధా..? లేక అధికారుల అజ్ఞానానికి ముద్ర వేసిన విధ్వంసమా...? మేడారం సమ్మక్క సారలమ్మ భక్తులు ప్రశ్నిస్తున్నారు. ప్లాస్టిక్ రహిత మేడారం జాతర నిర్వహణకు కృషి చేయాలని చెప్పిన మంత్రి సీతక్క ఆదేశాలు జిల్లా పంచాయతీ అధికారులు, జిల్లా అటవీ శాఖ అధికారులు మంత్రి ఆదేశాల అమలుకు సిద్ధం కాకపోతే... మంత్రి ఆదేశాల విలువ శూన్యమేనా..? అనే భక్తులు ముక్కున వేలేసుకుంటున్నారు. మరో కోణంలో పంచాయతీ, అటవీశాఖ అధికారులు క్షేత్రస్థాయి ఎవరికీ జవాబు చెప్పాల్సిన అవసరం లేదన్న అహంకారంతో వ్యవహరిస్తున్నారా...?

### ఈ విధ్వంసానికి ఎవరు బాధ్యత వహించాలి...?

ప్లాస్టిక్ రహిత మేడారం పర్యావరణ పరిరక్షణ అంటూ సభల్లో నినాదాలు.. క్షేత్రస్థాయిలో మాత్రం చెత్త మంటలు. ఈ ద్వంద్వ వైఖరి ప్రభుత్వ విశ్వసనీయతను ప్రశ్నార్థకంగా మార్చుతోంది. నినాదాల మేడారం ఒకటి.. కాలిపోతున్న మేడారం మరోటి అన్నట్టుగా పరిస్థితి మారింది. వేల ఏళ్ల ఆదివాసీ చరిత్రకు, విశ్వాసాలకు ప్రతీక అయిన మేడారాన్ని అధికారుల నిర్లక్ష్యం నెమ్మదిగా ఊపిరాడకుండా చేస్తోంది. పవిత్ర అటవీ ప్రాంతాలను చెత్త దహన కేంద్రాలుగా మార్చడం కేవలం అలసత్వం కాదు.. ఇది స్పష్టమైన పాలనా వైఫల్యం. ఈ విధ్వంసానికి ఎవరు బాధ్యత వహిస్తారు...ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కోవాలి. వ్యర్థాల దహనంపై సంపూర్ణ నిషేధం అమలు చేయాలి. శాస్త్రీయ వ్యర్థాల నిర్వహణను మాటల్లో కాదు క్షేత్రస్థాయిలో చూపాలి. లేనిపక్షంలో.. మంత్రి ఆదేశాలకు నిప్పు పెట్టిన ఈ నిర్వాకమే రేపటి ప్రభుత్వానికి రాజకీయ, నైతిక మచ్చగా మిగిలిపోతుందనే వాదన మేడారం సమ్మక్క సారక్క భక్తుల్లో ఉంది.

### మంత్రి సీతక్క కఠిన నిర్ణయాలతోనే మేడారానికి భవిష్యత్తు..

స్వతంత్ర భారత చరిత్రలో ఏ నాయకుడుకానీ మూలవాసుల చరిత్రకి సజీవ సాక్షాలుగా ఉన్న మేడారం సమ్మక్క సారలమ్మ ల సన్నిధి అభివృద్ధికి తూతూ మంత్రంగా నిధులు కేటాయించారు తప్ప చిత్తశుద్ధితో ఇప్పటివరకు ఎవరు నడుము కట్టలే. సమ్మక్క ప్రతిరూపమో ఏమో గాని, రాయిబండాని గోత్రానికి చెందిన సమ్మక్క అంశతో అదే రాయిబండాని గోత్రానికి చెందిన సీతక్క మేడారం శాశ్వత అభివృద్ధికి, గద్దెల విస్తీర్ణానికి పడ్డ తపన మాటలలో చెప్పనలవి కాదు. ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలకు విలువనిస్తూ మంత్రి సీతక్క కలలసాకారానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఇతర శాఖల మంత్రుల సహకారంమే నేడు మహాద్భుతంగా నిలిచిన నయా మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణం. కరువు కాటకాల్లో కప్పం కట్టమన్న కాకతీయులపై తన జాతి అస్తిత్వం కోసం కత్తి దూసిన చరిత్ర సమ్మక్కది. కాలుష్య రహి తమేడారంను భవిష్యత్తు తరాలకు బహుమతిగా అందించాలంటే... మంత్రి ఆదేశాలకు నిప్పు పెట్టిన నిర్లక్ష్యపు పంచాయతీ అధికార యంత్రాంగం, అటవీశాఖ యంత్రాంగంపై మంత్రి సీతక్క కలం పోటు పడాల్సిందేనంటున్న భక్తుల విన్నపానికి మంత్రి ఏ విధమైన చర్యలు చేపడతారో చూడాలి.





## మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్‌లు ఖరారు..

### – మానుకోట మున్సిపాలిటి పీఠం ఎస్టీ జనరల్‌కు ఖరారు..

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**
మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్‌ల కేటాయింపుతో ఉత్కంఠకు తెరపడింది. మహబూబాబాద్ మున్సిపాలిటిలో చైర్మన్ పదవితో పాటు, వార్డు సభ్యులకు రిజర్వేషన్‌లు ఖరారైయ్యాయి. మహబూబాబాద్ మున్సిపాలిటికి ఎస్టీ జనరల్ కేటాయించారు.

–వార్డుల వారిగా రిజర్వేషన్‌లు:

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1వ వార్డు | బిసి | మహిళ, | 19వ వార్డు | జనరల్ | మహిళ |
| 2వ వార్డు | ఎస్సి | జనరల్, | 20వ వార్డు | ఎస్టీ | జనరల్ |
| 3వ వార్డు | జనరల్, | | 21వ వార్డు | జనరల్ | మహిళ |
| 4వ వార్డు | ఎస్టీ | మహిళ, | 22వ వార్డు | బిసి | మహిళ |
| 5వ వార్డు | ఎస్టీ | మహిళ, | 23వ వార్డు | ఎస్సి | మహిళ |
| 6వ వార్డు | జనరల్ | మహిళ, | 24వ వార్డు | ఎస్సి | జనరల్ |
| 7వ వార్డు | జనరల్ | మహిళ, | 25వ వార్డు | ఎస్సి | మహిళ |
| 8వ వార్డు | జనరల్, | | 26వ వార్డు | ఎస్టీ | మహిళ |
| 9వ వార్డు | ఎస్సి | జనరల్, | 27వ వార్డు | జనరల్ | మహిళ |
| 10వ వార్డు | జనరల్ | మహిళ, | 28వ వార్డు | జనరల్ | |
| 11వ వార్డు | ఎస్టీ | జనరల్, | 29వ వార్డు | జనరల్ | |
| 12వ వార్డు | బిసి | జనరల్, | 30వ వార్డు | జనరల్ | మహిళ |
| 13వ వార్డు | బిసి | జనరల్, | 31వ వార్డు | జనరల్ | మహిళ |
| 14వ వార్డు | జనరల్ | | 32వ వార్డు | బిసి | మహిళ |
| 15వ వార్డు | ఎస్టీ | జనరల్, | 33వ వార్డు | | జనరల్ |
| 16వ వార్డు | జనరల్ | మహిళ, | 34వ వార్డు | | జనరల్ |
| 17వ వార్డు | ఎస్టీ | జనరల్, | 35వ వార్డు | జనరల్ | మహిళ |
| 18వ వార్డు | జనరల్ | | 36వ వార్డు | బిసి | జనరల్ |

కాగా జిల్లాలో మొత్తం ఐదు మహబూబాబాద్, తొర్రూరు, మరిపెడ, డోర్నకల్, కేసముద్రం మున్సిపాలిటి కేంద్రాలు ఉండగా ఆయా మున్సిపాలిటిలో రిజర్వేషన్‌లు ఖరారైనట్లు సమాచారం.

| | | |
|---|---|---|
| 1. మహబూబాబాద్ | ఎస్టీ | జనరల్ |
| 2. డోర్నకల్ | ఎస్సి | జనరల్ |
| 3. తొర్రూరు | జనరల్ | |
| 4. మరిపెడ | జనరల్ | మహిళ |
| 5. కేసముద్రం | ఎస్టీ | మహిళ |

త్వరలో మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో రిజర్వేషన్‌ల వారిగా ఆయా పార్టీల్లో ఆశావాహులు టికెట్ కోసం ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.



## మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ..

### దండకారణ్య కీలక కమాండర్ పాపారావు ఎన్‌కౌంటర్‌లో మృతి..

### రెండు ఎకె 47లు లభ్యం, సంఘటన స్థలంలో మరో నక్సలైట్ మృతదేహం..

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో :** చత్తీసఘఢ్ రాష్ట్రంలోని బీజాపూర్‌లో మోస్ట్‌వాంటెడ్ మావోయిస్టు దండకారణ్య ఆరితేరిన కమాండర్ ఆ పార్టీ కీలకనేత సున్నం చంద్రయ్య, అలియాస్ పాపారావు, అలియాస్ మంగు (60) శనివారం బీజాపూర్ జిల్లా దండకారణ్య అటవి ప్రాంతంలో పోలీసులు సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా, మావోయిస్టులు తారాస పడడంతో ఇరువర్గాల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో కమాండర్ పాపారావు, ఆయనతో ఉన్న మరో నక్సలైట్ ఇద్దరు మృతి చెందినట్లు బీజాపూర్ ఎస్పి డాక్టర్ జితేందర్ యాదవ్ విలేకరులకు వివరించారు. సంఘన స్థలంలో రెండు ఎకె 47 ఆయుదాలు, రెండు కిట్ బ్యాగులు లభించినట్లు ఎస్పి వెలలడించారు. బీజాపూర్ దండకారణ్య అటవి ప్రాంతంలో కేంద్ర, రాష్ట్ర భద్రత బలగాలు గత నాలుగు రోజులుగా నక్సలైట్లు సంచరిస్తున్నారన్న పక్కా సమాచారంతో కుంబింగ్ నిర్వహిస్తుండగా ఈ సంఘటన జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. తప్పించుకున్న మావోయిస్టుల కోసం దండకారణ్యంలో పోలీసలు జల్లెడ పడుతున్నారని పోలీసు అధికారులు వెల్లడించారు. మావోయిస్టు నేత హెడ్మా ఎన్‌కౌంటర్ సమయంలోనే పాపరావు పలుమార్లు తప్పించుకుపోయాడని, దండకారణ్యంలో ఆయనకు రహదారుల్లో మంచి పట్టు ఉందని ఆ కోణంలోనే తప్పించుకున్నాడని పోలీసలు వెల్లడించారు. పాపారవు చత్తీస్‌ఘఢ్ రాష్ట్రం సుక్మాజిల్లా నిమ్మలగూడెం, ఇటు తెలంగాణ రాష్ట్ర సరిహద్దు చెర్ల, దుమ్మగూడెం, సరిహద్దు శివారు గ్రామానికి చెందిన పాపారావు పార్టీలో గత 30 సంవత్సరాలుగు పనిచేస్తూచ్చాడు. దళసభ్యుడిగ మొదలుకుని, డికెఎస్



జెడ్‌సిఎం (దండకారణ్యం స్పెషల్ జోన్ కమిటీ) సభ్యుడిగా కొనసాగుతూ, ప్రస్తుతం పశ్చిమ బస్తర్ డివిజన్ కార్యదర్శిగా విధులు నిర్వపిస్లుతున్నాడని పోలీసులు వెల్లడించారు. పాపారావుపై అక్కడ ప్రభుత్వం కోటి రూపాయల రివార్డు ఆయనపై ప్రకటించిందని అధికారులు తెలిపారు. చత్తీస్‌ఘఢ్ రాష్ట్రం బస్తర్ దండకారణ్యంలో కేంద్ర కమిటీ నాయకులతో సంచరించే వారితో కార్యకలాపాలు నిర్వహించేవాడు పాపారావు అని తెలిపారు. మావోయిస్టు అగ్రనేతలు ఎన్‌కౌంటర్‌లో మరణించినప్పటికి చత్తీస్‌ఘడ్ దండకారణ్యంలో కొంతమంది ముఖ్య అనుచరులతో కార్యకలాపాలు కొనసాగిస్తున్నాడని పోలీసు వర్గాలు వెల్లడించారు. ఏదిఏమైనప్పటికి అనేక మార్గాల్లో కర్రగుట్టల నుండి పోలీసుల కళ్లుగప్పి తప్పించుకున్న పాపారావు, ఈసారి పోలీసు కాల్పుల్లో మృతిచెందడం మావోయిస్టు పార్టీ పెద్ద ఎదురుదెబ్బఅని ఆ ప్రాంత ఆదివాసీ ప్రజలు వాపోతున్నారు. శనివారం సాయంత్రం వరకు ఇంక దండకారణ్యంలో పోలీసులు గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నెక్కొండ, జనవరి 17, ప్రభాతవార్త

సూరిపల్లి గ్రామంలో 2012-13 ఎస్సెస్సీ బ్యాచ్ అందరూ కలుసుకుని కనుమ పండుగ రోజు గురువులకు, పూర్వ విద్యార్థులకు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ హెడ్మాస్టర్‌గా పనిచేసిన సరోజినీ నాయుడు, ఎన్ శ్రీనివాస్ సార్, నసీరుద్దీన్, అనిత, ఉమాదేవి, సునీల్, మాధవి గురువులు అందరూ మాట్లాడుతూ ఆరోజు జరిగిన మధుర జ్ఞాపకాలను ఉపాధ్యాయులకు విద్యార్థులకు సంభాషణలు వేదికపై మాట్లాడుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు, రాజశేఖర్, సునీల్, ఉదయ్, మయూరి, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ



నెక్కొండ, జనవరి 17, ప్రభాతవార్త

పీఏసీఎస్-ఎఫ్ఎస్‌సీఎస్ ఉద్యోగుల 2026 యొక్క క్యాలెండర్‌ను వరంగల్ జిల్లా డిసిఓ ఎం.నీరజ చేతుల మీద ఘనంగా క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల అసోసియేషన్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ, వరంగల్ జిల్లా అధ్యక్షులు మోడెం సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి, జిల్లా ప్రధాన కార్యదర్శి, చింతకాయల సురేష్, కోశాధికారి రాచమల్ల రమణాచారి కార్యదర్శి, ప్రదీప్ కార్యదర్శి, దామోదర్, మురళి, సదశివుడు, క్రాంతి, రమేష్, మురళి, ముఖ్య అతిథిగా ఈగ వెంకటేశ్వర్లు రవికిరణ్, రాజు, సోమశేఖర్, మేఘన, పాల్గొన్నారు.

## వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్‌గా డా.పుల్లూరి శ్రీనివాస్ గౌడ్



నర్సంపేట, జనవరి 17, ప్రభాతవార్త

సిటిజన్స్ క్లబ్ నర్సంపేటలో జరిగిన వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ గా డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ డా,,పి.రవిరాజు హాజరై డా.పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ చేత ప్రమాణస్వీకారం చేపించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా డా పి.రవిరాజు మాట్లాడుతూ వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్స్ కమిటీలు ఏర్పాటు చేసి ప్రతి జిల్లాలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ సామాజిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వాకర్స్ మధ్య ఐక్యత తీసుకువచ్చి స్నేహపూర్వకమైన సంబంధాలు బలపరుస్తున్నామని, వాకర్స్ ఇంటర్నేషనల్ 303 గవర్నర్ గా నియమితులైన డా.పుల్లూరి శ్రీనివాస్ గౌడ్‌కి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఎలక్ట్ రవికృష్ణారావు, చీఫ్ కోఆర్డినేటర్ తడక కుమారస్వామి గౌడ్, ఎంజీఎఫ్ గోల్డ్ డోనర్ మురళీకృష్ణ, ఎంజీఎఫ్ రీజినల్ కౌన్సిలర్ ఎల్లగౌడ్, చీఫ్ కోఆర్డినేటర్ గోపాల్ రెడ్డి, వాకర్స్ ఇంటర్నేషనల్ సెక్రటరీ కోనేటి రవిరాజ్, ట్రెజరర్ మునికృష్ణ యాదవ్, గవర్నర్ ఎలెక్ట్ కస్తూరి రాజు, మాంటిసోరి హై స్కూల్ నర్సంపేట చైర్మన్ ఎర్ర జగన్ మోహన్ రెడ్డి మరియు వివిధ జిల్లాల నుండి విచ్చేసిన అసోసియేషన్ బాధ్యులు,సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం

### నర్సంపేట డిపో సెక్రటరీగా బొడిగె రాజు గౌడ్

నర్సంపేట, జనవరి 17, ప్రభాతవార్త



ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నర్సంపేట డిపో సెక్రటరీగా దుగ్గొండి మండలం మహ్మదాపురం గ్రామానికి చెందిన బొడిగె రాజు గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం పురపాలక సంఘం ఆవరణంలో ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తిరుపతయ్య, వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి నిరంజన్ ఆదేశాల మేరకు వరంగల్ ఉమ్మడి జిల్లా రీజినల్ అధ్యక్షులు డాక్టర్ గొలనకొండ వేణు, రీజినల్ కార్యదర్శి మాధారపు సాంబయ్య గార్ల ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం నర్సంపేట డిపో అధ్యక్షుడిగా డ్రైవర్ కందికొండ మోహన్, డిపో సెక్రటరీగా సీనియర్ కండక్టర్ బొడిగె రాజు గౌడ్‌ను అధికారికంగా ప్రకటించారు.

## కామన్ స్కూల్ విధానానిన అమలుపరచాలి



నల్లబెల్లి, జనవరి 17, ప్రభాతవార్త

అందరికీ ఒకే రకమైన కామన్ స్కూల్ విధానాన్ని అమలుపరచాలని వరంగల్ జిల్లా డిటిఎఫ్ ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.భారతదేశంలో బహుళమైన ఆర్థిక అసమానతులతో కూడిన సమాజం ఉంది ప్రైవేటీకరణ సరళీకరణ ప్రపంచీకరణ భాగంగా భారతదేశంలో అనేకమైన ఆర్థిక అసమానతలు ఉన్నాయి ఒక సామాన్య వ్యక్తి తన సంపాదనలో 80శాతం విద్య వైద్యానికే ఖర్చు చేస్తున్నారు. ఉద్యోగుల పిల్లలైనా కార్మికుల పిల్లలైనా రాజకీయ నాయకుల పిల్లలైనా క్లర్క్ నుండి కార్యదర్శి వరకు వార్డు మెంబర్ నుండి ప్రధానమంత్రి వరకు అందరికీ ఒకే రకమైన కామన్ స్కూల్ విధానాన్ని అమలుపరచాలని,అనేకమైన బహుళ రకమైన కార్పొరేట్ స్కూల్స్ కార్పొరేట్ పాఠశాలలు ఇంటర్నేషనల్ స్కూల్స్ వివిధ కులాల హాస్టల్స్ సోషల్ వెల్ఫేర్ గురుకులాలు కస్తూర్బా స్కూల్స్ మోడల్ స్కూల్స్ భిన్న రకాలైన స్కూల్స్ తో సమాజాన్ని కుల పరంగా మతపరంగా విడగొట్టే విద్యా విధానానికి ఉద్వాసన పలకాలన్నారు ఒకే రకమైన విద్యా విధానం ఒకే రకమైన పాఠశాలను దేశం మొత్తం ఒకే విధంగా ఉండాలని ప్రైవేట్ కావాలని ప్రభుత్వ రంగంలోనే విద్యా విధానం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కందుల గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి పూజారి రవి, యాకూబ్ రెడ్డి, ఫ్రాన్సిస్ సునీత, కిషన్, మనోహర స్వామి, రమేష్, అరుణాదేవి, సుధారాణి, రమేష్, వాల్యా, శ్రీనివాస్, కైలాసం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సఖి సెంటర్ సేవలపై అవగాహన

దుగ్గొండి, జనవరి 17, ప్రభాతవార్త



సఖి సెంటర్ అందించే సేవలపై కేసు వర్కర్ తిరుమల మండలంలోని గోపాలపురంలో మహిళలకు అవగాహన పరిచారు. మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధులశాఖ అధ్వర్యంలో స ఖి సెంటర్, పనిచేస్తాయని ,మహిళలకు, పిల్లలకు, వృద్ధులకు అందించే సేవలు వివరిస్తూ మహిళల, బాలికల రక్షణ, భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని తద్వారా బాధిత మహిళలకు కౌన్సిలింగ్ పోలీస్, సహాయము, న్యాయ సహాయము, వైద్య సహాయము, తాత్కాలిక వసతి వంటి సేవలను ఉచితంగా 24 గంటలు అందుబాటులో ఉంటూ అందిస్తామని మరియు అత్యవసర పరిస్థితుల్లో బయటకు రాలేని మహిళలు మహిళ హెల్ప్ లైన్ 181 కాల్ చేసినట్లయితే రెస్క్యూ చేయడం జరుగుతుందన్నారు. ఆపదలో ఉన్న బాలలను రక్షించడానికి చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 గురించి , బాల్యవివాహాల నిరోధక చట్టం, ఫోస్కో చట్టం గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కటుకూరి కోమల, కమ్యూనిటీ కోఆర్డినేటర్ పద్మ, మహిళా సంఘము సభ్యులు,పాల్గొన్నారు.




## నేరాలు-దారుణాలు

### బాల్యవివాహాలు ఫోక్సోకేసులపై జాగ్రత్తలు పాటించాలి

### - జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ ప్రతిమ

బచ్చన్నపేట, జనవరి 17 ప్రభాతవార్త :



జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ప్రతిమ, సెక్రెటరీ సుచరిత ఆదేశాలతో శనివారం బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో హైస్కూల్లో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కోర్టు విధించే చట్టం విషయంలోను, కోర్టు ఆదేశాలను ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించాలని, కోర్టు నోటీసులను కేసుల విషయంలోనూ సరైన సమయంలో ఆధారాలు సమకూర్చకపోవడం, నోటీసులను ధిక్కరిస్తే పెద్దఎత్తున చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు హరిశంకర్, చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ మంచాల రవీందర్, సత్తయ్య, దయామని, లావణ్య, అపర్ణ పిఎల్‌వి సుందరయ్య, యాదగిరి, గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాసులు, గోవర్ధన్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది మంచాల రవీందర్ మాట్లాడుతూ పిల్లలకు బాల్య వివాహ ముక్తభారత్ ,చట్టాల గురించి పోక్సో, 15100 సుప్రీంకోర్టు టోల్ ఫ్రీ నెంబర్ గురించి అనేక చట్టాలపై అవగాహన కల్పించారు. జిల్లా న్యాయసభ అధికార సంస్థలు సంప్రదించి న్యాయ సహాయం పొందాలని వెల్లడించారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## యువత అన్నిరంగాల్లో రాణించాలి




తరిగొప్పుల, జనవరి 17 ప్రభాతవార్త :

యువత దురలవాట్లకు లోను కాకుండా సన్మార్గంతో వెళ్తూ, క్రీడారంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఎంపీడీవో బి.లావణ్య, ఎస్ఐ జి.శ్రీదేవి, ఎంఈఓ ఎన్.జానకి అన్నారు. తరిగొప్పుల మండలకేంద్రంలో సీఎంకప్ ర్యాలీని ఉన్నత పాఠశాల నుండి చౌరస్తా వరకు శనివారం నిర్వహించిన అనంతరం మానవహారం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యువత చదువుతో పాటు అన్ని రకాల క్రీడారంగాల్లో రాణించాలని, గ్రామీణస్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి యువతను చేర్చేవి క్రీడలు మాత్రమేనని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలని, క్రీడా సంఘాలు, పిఈటిలు, అధికారులు, పోలీసులు తమ వంతు సహకారాలు అందించి క్రీడలను ప్రోత్సహించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిఓ క్రిష్ణకుమారి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు సీఎంకప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

రఘునాథపల్లి, జనవరి 17 ప్రభాతవార్త :

క్రీడాకారులు సీఎం కప్‌లో రాణించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాస్ అన్నారు. సీఎం కప్ క్రీడోత్సవలలో భాగంగా ర్యాలీని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణస్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి యువతను చేర్చే ఈ క్రీడలు మాత్రమేనని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలని, అధికారులు, పోలీసులు తమవంతు సహకారాలు అందించి ప్రోత్సహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఫణికిషోర్, ఎస్ఐ దూదిమెట్ల నరేష్, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## రాష్ట్రానికి సువర్ణ పాలన అందాలంటే తీన్మార్ మల్లన్న సీఎం కావాల్సిందే..!

**-కాళేశ్వరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పూతల నవీన్**

మహదేవపూర్, జనవరి 17, ప్రభాతవార్త



ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదినోత్సవం సందర్భంగా మహాదేవపూర్ మండల తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు పూతల నవీన్ శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పేదల ఆశాజ్యోతిగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్ర ప్రజలకు సువర్ణ పాలన అందించాలని వారు కోరారు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించే సత్తా ఉన్న ఏకైక నాయకుడు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఉద్యమ నాయకుడు తీన్మార్ మల్లన్న అని వారు కొనియాడారు.

## లారీ డ్రైవర్‌పై కేసు నమోదు

మహదేవపూర్, జనవరి 17, ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపూర్ మండలం మర్రిబాయ్ తండా గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ మెగావత్ రామ్ చరణ్ అతివేగంగా, అజాగ్రత్తగా లారీని నడిపినందుకు అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మహదేవపూర్ పోలీసులు శనివారం ప్రకటనలో తెలిపారు. ఈమేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..రామ్‌చరణ్ తన లారీని హైస్పీడ్‌తో నిర్లక్ష్యంగా నడుపుతూ ప్రజలకు/ఇతరులకు ప్రమాదం కలిగించే విధంగా వ్యవహరించినట్లు తెలిపారు. కాగా ఈ సంఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు తదుపరి దర్యాప్తు చేపడుతున్నట్లు వెల్లడించారు.

## లారీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**-అధ్యక్షునిగా ఓడేటి భరత్ రెడ్డి**

మహదేవపూర్, జనవరి 17, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో లారీ అసోసియేషన్‌కు శనివారం నూతన కార్య వర్గం ఏకగ్రీవ ంగా ఎన్నికైంది. స్థానిక లారీ యజమా నులంతా కలిసి అసోసియేషన్ బలోపే తానికి, డ్రైవర్లు, యజమా నుల సంక్షేమం కోసం కమిటీని ఎంపిక చేశారు. అధ్యక్షునిగా ఓడేటి భరత్ రెడ్డి, గౌరవ అధ్యక్షునిగా వెన్నపురెడ్డి మహేష్ రెడ్డి, ఉపాధ్యక్షునిగా రత్న సాయికుమార్, ప్రధాన కార్యదర్శిగా చేకూర్తి వెంకటేష్, కోశాధికారిగా వెన్నపురెడ్డి దేవేందర్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈసందర్భంగా ఎన్నికైన అధ్యక్షుడు ఓడేటి భరత్ రెడ్డి మాట్లాడుతూ..తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన యజమానులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో లారీ యజమానులు ఎదుర్కోంటున్న సమస్యల పరిష్కారానికి, అసోసియేషన్ ఐక్యత కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తోటి యజమానులు నూతన కార్యవర్గాన్ని హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# సీఎం కప్-2026 క్రీడా పోటీలతో పంకెన గ్రామంలో క్రీడా సందడి

**-వాలీబాల్, కబడ్డీ పోటీలను ప్రారంభించిన పలిమెల ఎస్సై రమేష్**

**-యువత క్రీడల్లో రాణించి రాష్ట్ర స్థాయికి ఎదగాలి**

**-పంకెన సర్పంచ్ పాగే వైకుంఠం**

పలిమెల, జనవరి 17, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్-2026 క్రీడా పోటీలలో భాగంగా పంకెన గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం ఘనంగా క్రీడా కార్యక్రమాలు నిర్వహించారు. పంకెన గ్రామ సర్పంచ్ పాగే వైకుంఠం ఆధ్వర్యంలో గ్రామ స్థాయిలో వాలీబాల్, కబడ్డీ పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పలిమెల ఎస్సై జె. రమేష్ హాజరై క్రీడా పోటీలను అధికారికంగా ప్రారంభించారు. గ్రామ యువత, క్రీడాకారుల మధ్య ఈ పోటీలు క్రీడా స్ఫూర్తిని పెంపొందించాయి.

-క్రీడలు ఆరోగ్యానికి బలమైన పునాది అని సర్పంచ్ పాగే వైకుంఠం అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాగే వైకుంఠం మాట్లాడుతూ.. క్రీడలు ఆటగాళ్ల శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. నేటి యువత మొబైల్ ఫోన్లు, టీవీలకే పరిమితం కాకుండా ఏదో ఒక క్రీడలో తప్పనిసరిగా పాల్గొని ప్రావీణ్యం సాధించాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీలు ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికి తీసేందుకు దోహదపడతాయని చెప్పారు.

**-సీఎం కప్‌తో రాష్ట్ర స్థాయి అవకాశాలు..**

ముఖ్య అతిథి ఎస్సై జె. రమేష్ మాట్లాడుతూ..సీఎం కప్ పోటీలు గ్రామ స్థాయి ఆటగాళ్లకు గొప్ప వేదిక అని అన్నారు. గ్రామాల్లో బాగా రాణించే క్రీడాకారులకు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీల్లో పాల్గొనే అవకాశాలు లభిస్తాయని స్పష్టం చేశారు. ప్రతి యువకుడు, యువతి తమ తమ విభాగాల్లో పోటీల్లో పాల్గొని తమ గ్రామానికి, మండలానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. క్రీడలు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు.

పోటీల సందర్భంగా ఆటగాళ్లు చూపిన ప్రతిభ ప్రేక్షకులను ఆకట్టుకుంది. గ్రామంలో క్రీడా వాతావరణం నెలకొని యువతలో ఉత్సాహం వెల్లివిరిసింది. సీఎం కప్-2026 ద్వారా మరింత మంది ప్రతిభావంతులు వెలుగులోకి రావాలని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, ఉప సర్పంచ్ మేకల రాజమ్మ, వార్డు సభ్యులు ఎండి.దస్తగిరి, పాగే సంతోష్, ఎర్ని కృష్ణ, ఎర్ని కాంతక్క, పీటీ కలుగూరు శేఖర్, గ్రామ పెద్దలు, క్రీడాకారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎడపల్లిలో తీరని నీటి కష్టాలు..!

**-పరిష్కరించాలని గ్రామసభలో డిమాండ్**

మహదేవపూర్, జనవరి 17, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం ఎడపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై,మహాదేవపూర్ మండల సిపిఎం పార్టీ ఇంచార్జ్ కుమ్మరి రాజ్ కుమార్ మాట్లాడారు. ప్రధానంగా నీటిసమస్య దాంతో పాటు గ్రామానికి సంబంధించి శాశ్వతంగా నూతన బస్టాండ్ ఏర్పాటు చేయాలని పాలకవర్గాన్ని కోరారు. డ్రైనేజీ లేని వాడల్లో నూతన డ్రైనేజీలు నిర్మించాలని, ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు మాత్రమే కేటాయించాలని, ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలాగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరినట్లు ప్రకటించారు.

## రాష్ట్రస్థాయిలో సత్తా చాటి..జాతీయ స్థాయికి ఎంపికైన జిల్లా యువకులు

మహముత్తారం, జనవరి 17, ప్రభాతవార్త



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తా రం మండలకేంద్రానికి చెందిన పుట్టల విష్ణు వర్ధన్, స్తంభంపల్లి(పీపీ) గ్రామానికి చెందిన పసుల రామ్ అనే ఇద్దరు క్రీడాకారులు గత నెల 26నుండి 28 తేదీలలో ఖమ్మం జిల్లాలోని కామేపల్లిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను జిల్లాకు చెందిన ఇద్దరు క్రీడాకారులు జాతీయ జట్టుకు సెలక్షన్ కావడం జరిగిందని మోడ్రన్ కబడ్డీ జిల్లా అధ్యక్షులు పసుల లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి పక్కల రాజబాబు శనివారం ప్రకటనలో తెలిపారు. సెలక్షన్ అయినా క్రీడాకారులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సింగరాయకొండలో జరుగుతున్న జాతీయస్థాయిలో పాల్గొంటారని తెలిపారు. ఇట్టి సెలక్షన్స్‌కి సహకరించిన మోడ్రన్స్ కబడ్డీ ఫౌండర్ కుంభం రాంరెడ్డికి, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరే తిరుపతికి, కరీంనగర్ సెక్రటరీ అంజన్నకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## హేతుబద్ధీకరణ ప్రక్రియను వెంటనే విరమించుకోవాలి

**-'రైజింగ్-2047'తో విద్యారంగానికి ఒరిగేదేమి లేదు**

**-డిటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్, తిరుపతి**

మహముత్తారం, జనవరి 17, ప్రభాతవార్త

త్వరలో చేపట్టబోయే హేతుబద్ధీకరణను విరమించుకోవాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖ డిమాండ్ చేసింది. రాష్ట్రంలో విద్యారంగాన్ని అభివృద్ధి పరుస్తామని చెప్పుతూనే రైజింగ్-2047 కార్యక్రమం పేరుతో మళ్లీ ఈ ప్రభుత్వం కూడా నమ్మించే ప్రయత్నం చేస్తుందన్నారు. గతంలో విజన్ 20 20 పేరుతో చంద్రబాబు ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలే నేటికీ విద్యారంగాన్ని ధ్వంసం చేసి ప్రైవేట్ రంగాన్ని అభివృద్ధి చేశాయని, ప్రస్తుతం చేపట్టే రైజింగ్ 2047 లో భాగమే ఈ హేతుబద్ధీకరణ అని దుయ్యబట్టారు. విద్యారంగానికి సరిపోయే బడ్జెట్ కేటాయించకుండా విద్యారంగాన్ని ఎలా అభివృద్ధి పరుస్తారని ప్రశ్నించారు. తరగతికి ఒక గదిని మరియు పాఠశాల ఆవరణలో ఆహ్లాదకర వాతావరణం నెలకొల్పకుండా, అదేవిధంగా విద్యారంగంపై సరియైన పర్యవేక్షణ లేకుండా పాఠశాలలను అభివృద్ధి చేస్తామనడం దాటవేత ధోరణి అని మాట్లాడారు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి విద్యారంగ నిపుణులతో ఉపాధ్యాయ సంఘాల బాధ్యులతో పాఠశాల పేరెంట్స్ కమిటీ ప్రతినిధులతో దపాల దశలవారీగా చర్చించి పబ్లిక్ విద్యారంగా అభివృద్ధికి తోడ్పడే విధానాలను రూపొందించాలని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్.అశోక్, ఏ.తిరుపతిలు డిమాండ్ చేశారు. ఈ జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, దేవేంద్ర, తిరుపతిరెడ్డి, జిల్లా కార్యదర్శులు వీరేశం, బోజ్జా నాయక్, వీరన్న, ప్రభాకర్‌లతోపాటు రాష్ట్ర కౌన్సిలర్‌లు టి.సుదర్శనం, ప్రభాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డిలు పాల్గొన్నారు.



# నర్సంపేట మున్సిపాలిటికి ఖరారైన రిజర్వేషన్లు

## -రెండోసారి మహిళను వరించిన చైర్మన్ గిరి



నర్సంపేట, జనవరి 17, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల నిర్వాహణకు సిద్ధం అవుతున్న వేళ శనివారం అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ చైర్మన్లు, వార్డు సభ్యుల ఎన్నికకు రిజర్వేషన్ ప్రకటించారు. ఈ సారి కూడా నర్సంపేట మున్సిపల్ చైర్మన్ పదవి బీసీ మహిళనే వరించింది. గతంలో 24 వార్డులు ఉన్న నర్సంపేట మున్సిపాలిటి పరిధిని పెంచుతూ ప్రభుత్వం 8 గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేయగా మరో ఆరు వార్డులు అదనంగా పెరిగాయి. దీంతో నర్సంపేట మున్సిపాలిటిలో 30 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి. వార్డుల వారిగా రిజర్వేషన్లు ఈ విధంగా ఉన్నాయి. 1వ వార్డు జనరల్ మహిళా, 2వ వార్డు జనరల్ మహిళా, 3వ వార్డు బీసీ జనరల్, 4వ వార్డు జనరల్, 5వ వార్డు ఎస్సీ మహిళా, 6వ వార్డు జనరల్, 7వ వార్డు జనరల్, 8వ వార్డు బీసీ మహిళా, 9వ వార్డు జనరల్ మహిళా, 10వ వార్డు జనరల్, 11వ వార్డు జనరల్ మహిళా, 12వ వార్డు ఎస్టీ మహిళా, 13వ వార్డు ఎస్టీ జనరల్, 14వ వార్డు జనరల్ మహిళా, 15వ వార్డు జనరల్, 16వ వార్డు ఎస్టీ జనరల్, 17వ వార్డు జనరల్, 18వ వార్డు జనరల్ మహిళా, 19వ వార్డు బీసీ జనరల్, 20వ వార్డు బీసీ మహిళా, 21వ వార్డు జనరల్, 22వ వార్డు ఎస్సీ జనరల్, 23వ వార్డు ఎస్సీ మహిళా, 24వ వార్డు బీసీ జనరల్, 25వ వార్డు బీసీ మహిళా, 26వ వార్డు బీసీ జనరల్, 27వ వార్డు బీసీ మహిళా, 28వ వార్డు బీసీ మహిళా, 29వ వార్డు బీసీ జనరల్, 30వ వార్డు ఎస్సీ జనరల్గా వచ్చాయి. 30 వార్డులలో 17 వార్డులు మహిళలకు దక్కడం ఎంతో హర్షనీయం 2013లో మొదటి సారి జరిగిన మున్సిపల్ ఎన్నికలలో మున్సపాలిటి కాంగ్రెస్ వశం కాగా చైర్మన్ పదవి చేపట్టిన పాలెల్లి రామ్చందర్ కొంత కాలం తర్వాత బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనుకోకుండా పాలెల్లి రామ్చందర్ మృతిచెందడంతో నాగెల్లి వెంకటనారాయణగౌడ్ చైర్మన్ పదవి చేపట్టారు. 2020లో జరిగిన ఎన్నికలలో 24 వార్డులకు గాను 18 వార్డులు బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోగా గుంటి రజిని కిషన్ చైర్మన్ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలలో 30 వార్డులు కాగా మొత్తం ఓటర్లు 40968 ఒక్కో వార్డుకు సుమారు 1400 ఓటర్లు ఉన్నారు. రిజర్వేషన్లు ఖరారు కావడంతో టిక్కెట్లు దక్కించుకోవడానికి ఆశా వాహులు తమ ప్రయత్నాలు చేపట్టారు.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున మున్సిపాలిటి కాంగ్రెస్ పార్టీ వశం అవుతుందనే నమ్మకంతో ఆ పార్టీ తరుపున పోటీ చేయానికి అభ్యర్థులు తహ తహలాడుతున్నారు. ఇదిలా ఉంటే ఈ సారి మున్సిపాలిటిని కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ పార్టీ ప్రయత్నాలు చేపట్టింది. ప్రధానంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్యనే పోటి ఉంటుందని పలువురు భావిస్తున్నారు. నోటిఫికేషన్ రాగానే అభ్యర్థులు బరిలో నిలిచేందుకు ఉత్సాహం చూపుతున్నారు.

## సూరిపల్లిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



చెన్నారావుపేట, జనవరి 17, ప్రభాతవార్త

మండలంలోని సూరిపల్లి గ్రామంలో శనివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2012 13 ఎస్సెస్సీ బ్యాచ్ చెందిన విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు నాడు పాఠశాలలో చదివిన రోజులను గుర్తు చేసుకుని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే నాడు హై స్కూల్ హెడ్మాస్టర్ గా పనిచేసిన సరోజినీ నాయుడు ఉపాధ్యాయులు ఎన్ శ్రీనివాస్, నసీరుద్దీన్, అనిత, ఉమాదేవి, సునీల్, మాధవిలతో సంభాషించి వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రాజశేఖర్, శ్యామ్, సునీల్, ఉదయ్, మయూరి, ప్రతిభ పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్ళి మత్స్యకారుడు మృతి

దుగ్గొండి, జనవరి 17, ప్రభాతవార్త



చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతిచెందిన సంఘటన మండలంలోని వెంకటాపురం గ్రామంలో శనివారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం భర్య రమ పోలీసుల ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన చెక్కెర రమేష్ (62) అనే మత్స్యకారుడు చేపలు పట్టడానికి వెళ్లాడన్నారు. ఇదే గ్రామం లో ఊర చెరువుకు వల పట్టుకొని శుక్రవారం వెళ్లాడ్నారు. సాయంత్రం వరకు తిరిగి రాలేదన్నారు. ఉదయం గ్రామస్తులు చెరువు వద్దకు ఉదయం బయలేర్ది వెళ్లి చూసే సరికి చెరువు పక్కన బట్టలు, సైకిల్, చెప్పులు ఉన్నాయన్నారు. చెరువులో వెతికే సరికి వలలో చిక్కుకొని మృతిచెందారన్నారు. మృతునికి భార్య కూతురు ఉన్నారన్నారు. స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి శవపంచనామా చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇంటికి పెద్ద దిక్కు మృతిచెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

# బిఆర్ఎస్ హయాంలోనే తండాల్లో అభివృద్ధి

## -మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్రెడ్డి

చెన్నారావుపేట, జనవరి 17, ప్రభాతవార్త



గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గిరిజన తండాల్లో నిజమైన అభివృద్ధి జరిగిందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్రెడ్డి అన్నారు. మండలంలోని బాపునగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన జెండావిష్కరణ కార్యక్రమానికి మాజీ ఎమ్మెలేయ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జెండావిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి అభివృద్ధికి బాటలు వేశాడన్నారు. అలాంటి తండాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమి లేదన్నారు. గిరిజన ఓట్లతో అధికారంలోకి వచ్చారు తప్పా అభివృద్ధిని మరిచారన్నారు. పలు తండాల్లో అభివృద్ధి పనులను రద్దు చేయడం అన్యాయమన్నారు. మరో రెండు సంవత్సరాలు గడిస్తే వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. కాగా మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన పలువురు యువకులు, విద్యార్థులు వచ్చి మాజీ ఎమ్మెల్యేను కలుసుకున్నారు. వారందరికి భరోసా కల్పిస్తూ రానున్న ప్రభుత్వంలో ఉపాధి విద్యా అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమలో మండల పార్టీ అధ్యక్షుడు బాల్నె వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్, అధికార ప్రతినిధి కంది కృష్ణచైతన్యరెడ్డి, మాజీ సొసైటి చైర్మన్ మురహరి రవి, వర్కింగ్ ప్రెసిడెంట్లు అనుముల కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి మాదారపు శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షుడు మంచోజు మనోజ్, మహేందర్రెడ్డి, ములుక సాంబయ్య, మేగ్యానాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు వీరన్న, నర్సిరెడ్డి, మహేందర్, నూనె చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## చిన్న పిల్లలకు టీకాలు వేయించాలి

దుగ్గొండి, జనవరి 17, ప్రభాతవార్త



చిన్న పిల్లలకు టీకాలు వేయిస్తే దనుర్వాతం రాదని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్రాజ్ అన్నారు. మండలంలోని వెంకటాపురం సబ్ సెంటర్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలన్నారు. గర్భిని స్త్రీలకు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. సిబ్బంది క్యాన్సర్, టీబీ వ్యాధుల సర్వే చేయాలన్నారు. జన్మించిన శిశువులకు టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్వో సలోమి, ఏపీఎం సరిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఓడినా... ఇచ్చిన మాటకు కట్టుబడి

చెన్నారావుపేట, జనవరి 17, ప్రభాతవార్త



ఎన్నికల్లో గెలువగానే హంగు ఆర్భాటాలతో కాలం వెల్లదీస్తే కొంతమంది ప్రజాప్రతినిధులకు భిన్నంగా సర్పంచ్ అభ్యర్థిని ఓడినప్పటికి ఇచ్చిన మాటకు కట్టుబడి పనులు చేయించిన సంఘటన మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో శనివారం నెలకొంది. గ్రామానికి చెందిన బొమ్మెర స్వప్న నరేందర్ ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా ఇండిపెండెంట్గా భరిలో నిలిచారు. ఎన్నికల ముందే గ్రామంలో పలు హామీలు ఇచ్చారు. ఓడినప్పటికి ఏమాత్రం నిరాశ చెందక ఆమె ఇచ్చిన మాటకే కట్టుబడ్డారు. స్థానిక ప్రభుత్వ పాఠశాల వద్ద విద్యార్థులు లోనికి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో ఓడిన అభ్యర్థిని తన సొంత డబ్బులతో పాఠశాల ముందు మోరీలు వేయించి హామీలు నెరవేర్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమే అన్నారు. ఓడినప్పటికి తాము సమాజ చేయడంలో ముందుంటామన్నారు. కాగా పాఠశాల ముందు మోరి వేయించినందుకు గాను పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలుపగా స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం జయ, కలాం ఫౌండేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎండి.బాషుమియా, పరికి మధూకర్, చిలపాక మొగిళి, బొమ్మెర కొమ్మాలు రెడ్డబోయిన కుమారస్వామి, నమిండ్ల రవికుమార్, సుమన్,

## విజేతలకు బహుమతులు పంపిణి

దుగ్గొండి, జనవరి 17, ప్రభాతవార్త



మర్రిపల్లి గ్రామంలో గ్రామ పంచాయతి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందినవారికి, పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ బహుమతులు అందించిన గ్రామ సర్పంచ్ ద్యాగం సుజాత సుధాకర్ గ్రామ ఉప సర్పంచ్ బోయిని రంజిత్,వార్డు సభ్యులు ద్యాగం రాణి నర్సింగం,ఎరుకల పద్మ బుచ్చిరెడ్డి,గాజు శివాజీ,కుక్కమూడి రాజేందర్ కలిసి విజేతలకు, పాల్గొన్న వారందరికీ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళలలోని సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు,యువత ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మహిళా సంఘానికి కుర్చీల బహూకరణ

చెన్నారావుపేట, జనవరి 17, ప్రభాతవార్త



మండలంలోని లింగగిరి గ్రామంలో దాతలు మహిళా సంఘాలు కుర్చీలను అందించారు. వారం, నెలవారి సమావేశాలకు క్రింద కూర్చో వాలంటే మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. ఇదే విషయాన్ని మహిళా సంఘాల బాధ్యురాల్లు గ్రామ సర్పంచ్ మెడబోయిన రజిత కుమార స్వామికి విన్నవించుకున్నారు. వెంటనే సర్పంచ్ గ్రామ అభివృద్ధి దాతను సంప్రదించారు. దాత సహకారంతో 15వేల రూపాయల విలువ కలిగిన కుర్చీలు రావడంతో వాటిని మహిళా సంఘానికి అందించారు. కాగా సమస్య చెప్పగానే చొరవ తీసుకొని పరిష్కరించడం పట్ల మహిళా సంఘాల బాధ్యులు సంతోషం వ్యక్తం చేసి దాతకు కృతజ్ఞత తెలిపారు. సర్పంచ్ దంపతులకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం తిలక్, సీసీలు కట్టయ్య, మాణిక్యం, సిరివెన్నెల, చెన్నకేశవ, పులి కవిత, దొడ్డ రాణి, సీఏలు రొట్టె లత, అనుముల అశ్విని, ప్రియాంక నరేష్, మాదారపు శ్రీనివాస్, యూత్ మండల ప్రధాన కార్యదర్శి దాసరి రాము తదితరులు ఉన్నారు.

# మేడారంపై పోలీసుల డేగ కన్ను

**కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించిన మంత్రి సీతక్క.**

**450 సీసీ కెమెరాలతో కట్టుదిట్టమైన నిఘా.**

**భద్రతలో ఎలాంటి రాజీ లేదన్న జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్.**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** మేడారం సమ్మక్క–సారలమ్మ మహా జాతర సందర్భంగా శాంతి భద్రతల ఏర్పాట్లపై రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మేడారంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించి, అక్కడి నుంచి కొనసాగుతున్న భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. జాతర ప్రాంతం అంతటా సుమారు 450 సీసీ కెమెరాల ద్వారా కట్టుదిట్టమైన నిఘా కొనసాగిస్తున్నట్లు పోలీస్ అధికారులు మంత్రికి వివరించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోని భారీ ఎల్ఈడీ స్క్రీన్‌పై జాతర ప్రాంగణంలో జరుగుతున్న కార్యక్రమాలు, భక్తుల రాకపోకలు, జనసాంద్రత పరిస్థితులను మంత్రి ప్రత్యక్షంగా వీక్షించారు. అవాంఛనీయ ఘటనలు జరిగితే పోలీసులు తక్షణమే ఎలా స్పందిస్తారు, ముందస్తు చర్యలు, సన్నాహాలు ఏమిటన్న అంశాలను పోలీస్ అధికారులు ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, భద్రత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, ప్రతి చిన్న అంశాన్ని కూడా అప్రమత్తతతో పర్యవేక్షించాలని పోలీస్ అధికారులకు స్పష్టంగా ఆదేశించారు. భక్తులు నిర్భయంగా, ప్రశాంతంగా జాతరలో పాల్గొనేలా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు ఉండాలని, పోలీస్ యంత్రాంగం 24 గంటల పాటు అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్., జిల్లా ఎస్పీ రామ్‌నాథ్ కేకన్, ఐటిడిఏ పీవో చిత్ర మిశ్రా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ రహిత మేడారం.. అందరి లక్ష్యం కావాలి

**ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షుడు కొర్స నరసింహమూర్తి.**

**ప్లాస్టిక్ విష కౌగిలిలో మేడారం మని ఆవేదన.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** దక్షిణ భారత దేశ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం నేడు ప్లాస్టిక్ వ్యర్థాల విష కౌగిలిలో చిక్కుకుందని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కోర్స నర్సింహా మూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. "సేవ్ మేడారం" నినాదంతో శనివారం మేడారం వీధుల్లో ప్లేకార్డ్స్‌తో ప్రదర్శన నిర్వహించారు. మేడారం కొంగల మడుగు డంపింగ్ యార్డును పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదివాసీల చరిత్రను ప్రపంచానికి తెలియజేసేలా మేడారాన్ని మరో వెయ్యేళ్లు నిలిచేలా అభివృద్ధి చేస్తున్నదని ప్రశంసించారు. ఆదివాసీల చరిత్రను శాశ్వతంగా నిలిపిన ఘనత మంత్రి సీతక్కదేనని పేర్కొంటూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అయితే, అధికారుల నిర్లక్ష్యం వల్ల మేడారంలో ప్లాస్టిక్ వ్యర్థాలు పెరిగిపోతున్నాయని మండిపడ్డారు. ప్లాస్టిక్ కారణంగా వన్యప్రాణులు మృతి చెందు తున్నాయని, భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని, వాయు కాలుష్యం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్‌ను తగల బెట్టడం వల్ల కార్బన్ వాయువులు గాలిలో కలిసి క్యాన్సర్, ఊపిరితిత్తుల, గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. జనావాసాలు, ఆశ్రమ పాఠశాలలకు సమీపంలో డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయడం తీవ్ర ఆరోగ్య సమస్యలకు దారితీస్తోందని తెలిపారు. మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర ఆదేశాలను జిల్లా పంచాయతీ అధికారి లెక్కచేయక పోవడం శోచనీయమని విమర్శించారు. గ్రీన్ ఫండ్ పేరుతో వసూలు చేసిన నిధులను అడవుల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ తొలగింపుకు అటవీశాఖ అధికారులు వినియోగించడంలేదని ఆరోపించారు. జాతరకు ముందే స్వయం సహాయక సంఘాల ద్వారా పేపర్ బ్యాగులు, జూట్ బ్యాగులు, ఆకుల విస్తర్లు తయారుచేసేలా ప్రోత్సాహకాలు ఇవ్వాలని సూచించారు. ఐదు రాష్ట్రాల నుంచి భక్తులు వచ్చే నేపథ్యంలో అన్ని భాషల్లో ప్లాస్టిక్ తీసుకురావొద్దు అనే సందేశాన్ని ప్రచారం చేయాలని, జాతర సమయంలో ప్రత్యేక ప్లాస్టిక్ నియంత్రణ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నవనిర్మాణ సేన జిల్లా అధ్యక్షులు ఎట్టి విద్యాసాగర్, కుంజ మహేష్, మోడెం నాగరాజు, వాసం నారాయణ, శ్యామల గోపీనాథ్, పోతురాజు, అజయ్, శివయ్య తదితరులు పాల్గొన్నారు

# నేడు మేడారంలో సిఎం పర్యటన

**1600 మంది పోలీసులతో పటిష్ట భద్రత.**

**డ్రోన్ ఎగరవేస్తే కఠిన చర్యలు: ఎస్పీ**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి మేడారం పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు ములుగు జిల్లా ఎస్పీ కేకాన్ సుధీర్ రామనాథ్ ఐపీఎస్ తెలిపారు. ఎస్పీ ఆధ్వర్యంలో సమగ్ర భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సిఎం కార్యక్రమానికి సంబంధించి బాంబు డిస్పోజల్ బృందాల ద్వారా విస్తృత తనిఖీలు, ట్రబుల్ మేకర్స్‌పై నిఘా, రోడ్ ఓపెనింగ్ పార్టీల తనిఖీలు, సబోటేజ్ చెక్స్ వంటి కీలక భద్రతా చర్యలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పోలీసుల అనుమతి లేకుండా డ్రోన్ ఎగరవేయడాన్ని పూర్తిగా నిషేధిస్తున్నట్లు స్పష్టం చేస్తూ, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. సీఎం పర్యటించే ప్రతి ప్రాంతానికి ప్రత్యేకంగా ఒక్కో ఐపీఎస్ అధికారిని నియమించి భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు వెల్లడించారు. డీరింగ్ భద్రత, స్టేజ్ యాక్సెస్ కంట్రోల్, రూఫ్‌టాప్ సెక్యూరిటీపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. సభా ప్రాంగణ భద్రత దృష్ట్యా స్టేజ్ ఫిట్‌నెస్, ఫుడ్ సేఫ్టీ, ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్లు సహా అవసరమైన అన్ని అనుమతులు తప్పనిసరిగా పొందాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భక్తులకు ఇబ్బంది లేకుండా సీఎం పర్యటనను ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో భూపాలపల్లి ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఓఎస్‌డీ ములుగు శివమ్ ఉపాధ్యాయ ఐపీఎస్, ఏఎస్పీ ఏటూరునాగారం మనన్ బట్, అదనపు ఎస్పీ సదానందం పాల్గొన్నారు.





# ములుగు వార్త

## సీఎం పర్యటన వేళ మేడారంలో ట్రాఫిక్ ఆంక్షలు

**ఒకే ప్రవేశ మార్గం..**

**తాడ్వాయి వైపు నో ఎంట్రీ.**

**డ్రోన్ ఎగురవేస్తే కఠిన చర్యలు:**

**ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్.**



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి మేడారం పర్యటన నేపథ్యంలో ఆదివారం భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ నియంత్రణ చర్యలు అమలు చేస్తున్నట్లు ములుగు జిల్లా ఎస్పీ కేకాన్ సుధీర్ రామనాథ్ తెలిపారు. భక్తులకు ఇబ్బందు లు కలగకుండా పస్రా – ప్రాజెక్ట్ నగర్ – నర్లాపూర్ మార్గం ద్వారా మాత్రమే మేడారానికి అనుమతి ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. తాడ్వాయి మార్గం ద్వారా ప్రవేశాన్ని పూర్తిగా నిలిపివేశారు. తిరుగు ప్రయాణంలో భక్తులు బయ్యక్కపేట – భూపాలపల్లి – పరకాల – గుండెప్పాడ్ మార్గాన్ని అనుసరించాలని సూచించారు. సీఎం పర్యటన సందర్భంగా పోలీసుల అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. భక్తుల సౌకర్యార్థం అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ప్రజలు పోలీసుల సూచనలు, ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ప్రశాంతంగా దర్శనం చేసుకొని సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని కోరారు.

## చట్టాన్ని అతిక్రమించి బ్లాక్‌మెయిల్ చేస్తే కఠిన చర్యలు తప్పవు,

**సి.ఐ.మల్లేష్,**

**చిట్యాల, జనవరి 17, ప్రభాతవార్త :** చట్టాన్ని అతిక్రమించి, బ్లాక్ మెయిల్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ మల్లేష్ హెచ్చరించారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఏడాది నవంబర్ చివరి వారంలో మండల కేంద్రంలో శివాజీ విగ్రహం వద్ద తమ పోలీసు లు వాహనాల తనిఖీ చేపట్టారని, సమయంలో మోటార్ సైకిల్‌పై వచ్చిన మోత్కూరు నగేష్ ని ఆపి బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేయగా, 473 రీడింగ్ తీవ్ర స్థాయిలో వచ్చిందని తెలిపారు. వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 5 లీటర్ల గుడుంబా లభ్యమైందని ,దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు, అక్రమంగా గుడుంబా తరలిస్తున్నందుకు , మద్యం మత్తులో వాహనం నడిపినందుకు గాను సీఆర్ పల్లికి చెందిన మోత్కూరు నగేష్, సాద రాములు పై కేసు నమోదు చేసి, వాహనాన్ని సీజ్ చేసినట్లు సిఐ మల్లేష్ స్పష్టం చేశారు. నిందితుడు అతని కుటుంబ సభ్యులతో అంబేద్కర్ విగ్ర హం వద్ద పోలీసులపై అను చిత వ్యాఖ్యలు చేస్తూ తన వాహనాన్ని కావాలనే ఇవ్వడం లేదని తప్పుడు ఆరోపణలు చేయడం సరైంది కాదని అన్నారు. ఈ విషయంలో కొంత మంది వ్యక్తులు తమ రాజకీ య స్వలాభం కోసం, పోలీసు లకు రాజకీయ నాయకులతో సంబంధాలు అంటగడుతూ స్టేట్‌మెంట్లు ఇవ్వడాన్ని సి.ఐ. తీవ్రంగా ఖండించారు. పోలీసు శాఖ ప్రతిష్టను దెబ్బతీసే విధం గా వ్యవహరిస్తున్న వ్యక్తులపై న్యాయ సలహా తీసుకొని కఠిన చర్యలు తీసుకుంటామ న్నా రు. పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సమానమే. పగలు, రాత్రి ప్రజల రక్షణ కోసం పని చేసే అధికారులను రాజకీయా ల్లోకి లాగడం వారి అవివేకానికి నిదర్శనమని మండిపడ్డారు. రాజకీయ విభేదాలు ఉంటే రాజకీయ నాయకులతో పోరాడాలని హితవు పలికారు, విధి నిర్వహణ లో ఉన్న పోలీసులను ఇబ్బందులకు గురిచేయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజలు వాస్త వాలను గ్రహించాలని అన్నారు. చట్టవ్య తిరేక పనులకు పాల్పడే వారికి సహకరించ వద్దని కోరారు . సర్కిల్ పరిధిలో పోలీసులు చేస్తున్న సేవలను ప్రజలు కొనియాడుతున్నారని, తమ సేవలను జీవించుకోలేని కొంతమంది వ్యక్తులు , వివాదాల్లోకి పోలీసులను లాగొద్దని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలని సీఐ హెచ్చరించారు. సమా వేశంలో ఎస్ఐ శ్రావణ్ కుమార్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు దొనికెలా రాఘవులు గౌడ్ మృతి

**కల్లుగీత కార్మిక సంఘానికి తీరనిలోటు**
**భౌతికాయంపై కే.జీ.కే.స్ జెండా కప్పి నివాళులర్పించిన**
**కల్లు గీత కార్మిక సంఘం నాయకులు**
**ఆయన సేవలు మర్చి పోలేము**
**కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ అధ్యక్షులు**
**గుండెబోయిన రవిగౌడ్ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** (దుంపిల్లగూడెం ) గ్రామానికి చెందిన, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా సీనియర్ నాయకులు దొనికెలరాఘవులు గౌడ్ మృతి చెందడం జిల్లా సంఘానికి తీరని లోటు అని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవి గౌడ్, కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం రోజునఆయన అంత్యక్రియలకు కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటి బృందం హాజరైభౌతికాయంపై కలుగీత కార్మిక సంఘం జెండాకప్పి నివాళులు అరిపించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత 30 సంవత్సరాల నుండి కల్లుగీత కార్మిక హక్కుల కోసం సంఘం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించారని అనేక ఉద్యమాలు ఉద్యమాలకు నాయకత్వం వహించి హైదరాబాద్ నల్గొండ సూర్యాపేట మహబూబాద్ సహా పలు గీత కార్మికుల రాష్ట్ర సభలకు మీటింగులకు దగ్గర ఉండి మండల లోని అన్ని గ్రామాల కల్లుగీత కార్మికులను ఐక్యంచేసి తరలించే వారిని అన్నారు. ఆయన లేని లోటు సంఘానికి తీరనీ లోటు అని వారి కుటుంబానికి సంఘం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్య క్రమంలో సంఘం మండల అధ్యక్షులు రుద్రబోయిన మల్లేష్ గౌడ్ కార్యదర్శి వత్స వాయి సారయ్య గౌడ్ సంఘం సీనియర్ నాయకులు కందుల బాబు గౌడ్ బండపెల్లి సాంబయ్య గౌడ్ ఇంచార్ల సర్పంచ్ ముస్నేపల్లి కుమార్ గౌడ్.ఉపసర్పంచ్ రాజశేఖర్ గౌడ్ చింత వీరమల్లు రేసు వెంకటయ్య గౌడ్ కాసగాని బిక్షం గౌడ్. కాసగాని స్వామి గౌడ్ జక్కు నర్సయ్య. జక్కు శ్రీనివాస్. కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ జక్కు మొగిలి గౌడ్ గండు రాంబాబు గౌడ్ తో పాటు 50 మంది పాల్గొన్నారు.

# అమ్మవార్ల సన్నిధి ఆధునీకరణ పేరుతో కోట్లు దండుకున్న ముఖ్యమంత్రి

**ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం జనవరి 17:** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శ్రీ సమ్మక్క సారలమ్మల మీద ప్రమాణం చేసి హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి ,మాట నిలుపు కోకుండా ముఖ్యమంత్రి మళ్లీ ఏ ముఖం పెట్టుకుని అమ్మవార్ల సన్నిధికి వస్తున్నారు అనిబీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అద్యక్షులు కాకులమర్రి లక్ష్మీ నర్సింహరావు అన్నారు . రైతులకు పంట సహాయం క్రింద మూడు పంటలకు ఎకరాకు 15,000/ వేల రూపాయలు చొప్పున ఇస్తానని, 18 సంవత్సరాల నిండిన అమ్మాయిలకు నెలకు 2500/ ఇస్తానని,విద్యార్థినులకు స్కూటీలు ఇస్తా మనీ ,,వృద్ధులకు 4000/పెన్షన్ ఇస్తామని ,కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులతో పాటుగా పెళ్లికూతురు కు తులం బంగారం ఇస్తా మనీ అమ లుకు సాధ్యం కానీ420 హామీలను ఇచ్చి అమలు చేయని ముఖ్యమంత్రి భారతదేశ చరిత్రలో అసమర్థ ముఖ్య మంత్రిగా నిలిచిపోతారని ఆయన అన్నారు. ములుగు నియోజక వర్గంలో అకాల వర్షాలతో వరి పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు10,000/ పదివేల రూపాయలు ఇస్తానని స్థానిక ఎమ్మెల్యే మంత్రి ధనసరి అనసూయ సీతక్క హామీ ఇచ్చారని నష్టపరిహారం ఎప్పుడు వస్తుందని రైతులు ఎదురుచూస్తున్నారని ఇచ్చిన హామీలను విస్మరించారని అన్నారు ,సమ్మక్క సారలమ్మ ప్రాంగణాన్ని ఆధునీకరణ పేరుతో కోట్ల రూపాయలు దండుకున్న రేవంత్ రెడ్డి క్యాబినెట్,(సాక్షిగా మంత్రుల కొట్లాటలు పంచుకోవడాలు) తప్ప ఏమీ లేదని విమర్శించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, పట్టణ కమిటీ అధ్యక్షుడు ఎండి.ఖాజాపాషా,కూనూరు అశోక్ గౌడ్, కాకులమర్రి ప్రదీప్ రావు,మాదరి రామయ్య ,తాడూరి రఘు, కర్ర.రవీందర్, వావిలాల పోషాలు,వావిలాల ముత్తయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# యువత అన్నిరంగాల్లో రాణించాలి

**- ఎంపీడీవో కావ్య శ్రీనివాస్**

**నర్మెట, జనవరి 17 ప్రభాతవార్త :**




యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ అన్ని రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఎంపీడీవో కావ్య శ్రీనివాస్, సిఐ ఎం.అబ్బయ్య, ఎంఈఓ ఎం.ఐలయ్య అన్నారు. సీఎంకప్ ర్యాలీని శనివారం ప్రారంభించి మాట్లాడారు. యువత విద్యతోపాటు అన్నిరంగాల్లో రాణించాలని గ్రామీణస్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి యువతను చేర్చే ఈ క్రీడలు మాత్రమేనన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలని, అధికారులు, పోలీసులు తమవంతు సహకారాలు అందించి ప్రోత్సహిస్తామని వారు తెలిపారు. ఉన్నత పాఠశాల నుండి చౌరస్తాకు ర్యాలీ నిర్వహించిన అనంతరం మానవహారం ఏర్పాటుచేసి వారు మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపగోని శ్రీధర్ గౌడ్, ఎస్సై నగేష్, ఎంపీవో వెంకట మల్లికార్జున్, హెచ్ఎం నీలం వేణు, కార్యదర్శి, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**-క్రీడలతో యువత ఉన్నతశిఖరాలు చేరుకోవాలి..:**

విద్యతోపాటు యువత క్రీడలను దినచర్యలో భాగంగా చేసుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఎంపీడీవో కావ్య శ్రీనివాస్ అన్నారు. గ్రామీణ యువతను క్రీడల వైపు మళ్లించే దిశగా సీఎం కప్‌ను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధికారులకు ఎంపీడీవో పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వెంకట మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శులు కందకట్ల శ్రీధర్, అనీల్, పవన్, యాకోబు, రిజ్వాను, ప్రశాంత్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ప్రజలకు అండగా ఉంటా

**- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

**బచ్చన్నపేట, జనవరి 17 ప్రభాతవార్త :**

జనగామ నియోజకవర్గంలోని నిరుపేద ప్రజలకు అండగా ఉంటానని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం బచ్చన్నపేట మండలంలోని సాల్వాపూర్, పడమటి కేశపూర్, మనసాన్‌పల్లి, నాగిరెడ్డిపల్లి, గోపాల్‌నగర్ గ్రామాలలో ఆయా గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో బాధితుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. సాల్వాపూర్ గ్రామంలో భాదితులు చీర్ల వెంకటేష్ కుటుంబాన్ని, వల్లూరి కిష్టయ్య కుటుంబాన్నీ పరామర్శించి రూ.10వేలు ఆర్దిక సహాయం అందించారు. మన్‌సాన్‌పల్లిలో చోక్కం లింగం, పడమటికేశ్వపుర్ గ్రామాంలో రావురుపుల బాలనర్సు, నాగిరెడ్డిపల్లి గ్రామంలో మంగోలు పెద్దచంద్రయ్య, గొపాల్‌నగర్ గ్రామంలో మృతుడు క్రాంతి కుటుంబాన్నీ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సాల్వాపూర్ సర్పంచ్ మిద్దెల శ్రీధర్ గౌడ్, పడమటికేశ్వపుర్ సర్పంచ్ ఎర్రళ్ల విజయ, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ బంగారు రవిందర్, గోపాల్‌నగర్ సర్పంచ్ పెరబోయిన కళ్యాణి, సర్పంచులు అరె రవి, ఫిరోజ్, రాధరెడ్డి, ఆజాం, రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బోడిగం చంద్రరెడ్డి, సర్పంచుల పోరం మాజీ మండలఅధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి, మాజీ సర్పంచుల పంజాల శ్రీధర్ గౌడ్, పర్వతం మధుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం వార్త

# గ్రామస్థాయిలో పెసా గ్రామసభ పార్లమెంట్‌తో సమానం

**మంగపేట జనవరి 17, ప్రభాతవార్త.**



భారతదేశంలో ఉన్న 5వ షెడ్యూల్ రాష్ట్రం లో దళితుల అవసరాల కోసం భారత పార్లమెంట్ ఎంత గొప్పదో అంతే గల గ్రామస్థాయిలో పెసా గ్రామ సభ పార్లమెంట్ తో సమానం అలాంటి సభ పెసా ములుగు జిల్లా మంగపేట మండలం లో దళితుల కోసం పెసా గ్రామ సభ ఏర్పాటు చేసి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలు పెట్టుటకు పెసా గ్రామ సభ ధ్వారా అనుమతి మా ఆదివాసీ సంఘాల నాయకులు, మా ఆదివాసీ కుల పెద్దలు మా ఆదివాసీ మహిళలు, మా ఆదివాసీ విద్యార్థులు అందరి ఒప్పందంతో దళితులకు దళితులు అడిగినదానికి మా ఆదివాసీలు మా కోరిక మేరకు పెసా తీర్మానం ఇవ్వడం జరిగింది. వారికీ మా దళితుల పక్షాన హృదయ పూర్వక ధన్యవాదములు తెలుపుతున్నాము. ఈ కార్యక్రమం దళిత నాయకులు. ఈ సభలో మాట్లాడారు. ఈ కార్యక్రమం లో పరికి శ్రీనివాస్, గుగ్గిళ్ల సురేష్, ఇసంపెల్లి సురేందర్, యాసం హరీష్ ఎల్ పి సారయ్య, ఆదినారాయణ మరియు దళిత నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు

**భూపాలపల్లి రూరల్, జనవరి 17, ప్రభాతవార్త:**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదినాన్ని పురస్కరించుకుని భూపాలపల్లి జిల్లాలో పలు సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు టీఆర్పీ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల్ అధ్యక్షుడు పూతల నవీన్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అనంతరం భూపాలపల్లి జిల్లా వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు, గర్భిణీ స్త్రీలకు పండ్లను పంపిణీ చేసి మానవతా సేవను చాటారు.తదుపరి భూపాలపల్లి టౌన్‌లో అంబేద్కర్ సెంటర్‌లో బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి, పార్టీ నాయకులతో కలిసి నినాదాలు చేస్తూ జన్మదిన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో ఎల్లవేళలా ప్రజల సేవకే తాము అంకితమని, ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల అభ్యున్నతి కోసం తీన్మార్ మల్లన్న నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తూ గడపగడపకు పార్టీ నినాదాన్ని తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు...

# రోడ్డుభద్రత - సైబర్ నేరాలపై అవగాహన

**చిల్పూర్, జనవరి 17 ప్రభాతవార్త :** చిల్పూర్ మండలంలోని మల్కాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రోడ్డుభద్రత, సైబర్ నేరాలపై అవగాహన కల్పించినట్లు ఎస్ఐ సిరిపురం నవీన్ కుమార్ తెలిపారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్ఐ మాట్లాడుతూ ముఖ్యంగా ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో అపరిచితుల నుండి వచ్చినటువంటి మెసేజ్లను వాట్సాప్ లింకులను ఓపెన్ చేసి సైబర్ క్రైమ్ నేరస్తుల మాయలోపడి అనేకమంది డబ్బులను పోగొట్టుకోవడం జరుగుతుందని, అపరిచితుల వ్యక్తులనుండి ఫోన్‌కాల్ గాని వివిధ రకాలైన మెసేజ్లు వచ్చినట్లయితే ఆ లింకులను ఓపెన్ చేయకుండా సరైన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు డ్రగ్స్, మత్తుపదార్థాల వంటివాటికీ దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు రాము పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి గారు రిటైర్డ్ ఉద్యోగుల (బెనిఫిట్స్) వెంటనే చెల్లించండి

**జనవరి 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:2024 మార్చి నుండి ఇప్పటివరకు ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వము నుండి ఎలాంటి ప్రయోజనాలు అందలేదని, 22 నెలలు గడిచినప్పటికీ పెన్షన్ తప్ప మాకు రావలసిన ఎలాంటి ప్రయోజనాలు అందకపోవడంతో మానసిక క్షోభకు గురి అవుతున్నామని ..రాష్ట్ర కో కన్వీనర్ ఉమ్మడి జిల్లా కమిటీ అధ్యక్షుడు శ్రీదర్ల ధర్మేంద్ర అన్నారు. శనివారం హన్మకొండ పి.ఆర్.టి.యు. భవన్ లో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ బకాయిల సాధన కమిటీ ఉమ్మడి వరంగల్ జిల్లా సమావేశంలో వారు మాట్లాడుతూ కొంతమంది మనోవేదనతో 45 మంది అసువులు బాసిన వాళ్లు కూడా ఉన్నారని మా మనో వేదన అర్థం చేసుకొని రిటైర్డ్ ఉద్యోగుల (బెనిఫిట్స్) బకాయిలు ఇప్పించండని కోరారు. బకాయిల సాధన కమిటీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి భోగేశ్వర్,జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కందుకూరి దేవదాసు లు మాట్లాడుతూ మాకు రావలసిన మేము దాసుకున్న మాడబ్బులు రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ జిపిఎఫ్, లీవ్ ఇన్ క్యాస్మెంట్, కమ్యూటేషన్ , గ్రాట్యూటి, పిఆర్సి 2020 ఏరియర్స్, సర్వీసులో ఉన్నప్పుడు చేసుకున్న సరెండర్ లీవులు, డి.ఏ. ఏరియర్స్ మొదలగు బకాయిలు ఇప్పించి మేము ఎవరి మీద ఆధారపడకుండా ఆత్మ గౌరవం తో జీవించేలా, మా ఆత్మ గౌరవాన్ని కాపాడండి సార్ అని ముఖ్యమంత్రి ని కడారి భోగేశ్వర్, కందుకూరి



దేవదాసు కోరారు. ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాక పిల్లల పెండ్లిళ్ళు చేయలేక, ఇండ్లు కట్టుకోలేక,పిల్లల చదువుల కోసం చేసిన అప్పుల ఇ.ఎం.ఐ.లు కట్టలేక, అప్పులు కట్టలేక మానసిక వేదనతో అనేక రోగాల బారిన పడి వైద్యం చేయించుకోలేక సహాయం కోసం అర్థిస్తున్నారు రాష్ట్రం లో ఇప్పటి వరకు 45 మంది చని పోయారు. ఇంకా చాలా మంది అనారోగ్యం తో ఆస్పత్రులలో చికిత్స పొందుతున్నారు. కాబట్టి ముఖ్యమంత్రి మా భాదను అర్థం చేసుకొని మా బకాయిలను వెంటనే ఇప్పించాలని చనిపోతున్న రిటైర్డ్ ఉద్యోగులను ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. లేనిచో ప్రతి నెల నెల వెయ్యి మంది ఉద్యోగులు రిటైర్డ్ అవుతున్నందున బకాయిలు పెరిగి పోయే ప్రమాదం ఉన్నదని తెలిపారు.ఈ సమావేశం లో జిల్లా కమిటీ సభ్యులు యం.డి. అబ్దుల్ గఫార్, మేకరి దామోదర్,సూర కుమారస్వామి, ఇ. ఇంద్రసేనారెడ్డి,ఆర్.వి. చలం, అశోక్ కుమార్, పి.సంజీవ రెడ్డి, బత్తిని సారయ్య, కె.శ్యామ్ కుమార్,పి.రాజిరెడ్డి,టి.రఘువీర్,సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని కలిసిన రైల్వే సంఘ్ నేతలు

**జనవరి 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాజీపేట రైల్వే విశ్రాంత ఉద్యోగుల సంఘ్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘ్ ప్రతినిధులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ నెల 20వ తేదీన రైల్వే విశ్రాంత సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వార్షికోత్సవ వేడుకలు మరియు నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఎమ్మెల్యేను వారు ఆహ్వానించారు. దీనికి సంబంధించిన అధికారిక ఆహ్వాన పత్రికను కూడా అందజేశారు. సంఘ్ నాయకుల విన్నపానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. రైల్వే విశ్రాంత



ఉద్యోగుల సమస్యలు, సంక్షేమం పట్ల ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, రైల్వే సంఘ్ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కృష్ణ మూర్తి, కార్యదర్శి సుధాకర్ రావు, కోశాధికారి చంద్రమోహన్, ఉపాధ్యక్షులు నాగేష్, కుమారస్వామి, భాస్కర్, ఉప కార్యదర్శిలు దేవదాస్, బాబూరాజ్, ప్రసాద్, డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు ముఖ్య నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.




## స్వచ్ఛమైన సంకల్పంపారిశుధ్య పనులపై ప్రత్యేక నిఘా

**నడికుడ,జనవరి 17 (ప్రభత వార్త):**

గ్రామాల్లో సంకల్పం పటిష్టంగా అమలవుతున్నది. సర్పంచ్లుల పర్యవేక్షణతో పంచాయతీ కార్మికులు ప్రతి రోజూ గ్రామాల్లో పరిసరాలు శుభ్రంగా ఉంచుతున్నారు. సేకరించిన చెత్తాచెదారాన్ని పంచాయతీ ట్రాక్టర్లో డంప్యార్డుకు తరలిస్తూ స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దుతున్నారు.నూతన సర్పంచ్లు తమ గ్రామాలనుఆదర్శంగా తీర్చిదిద్దేందుకు చర్యలు ప్రారంభించారు. మొదటి విడతలో భాగంగా గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తా, చెదారాన్ని తొలగిస్తూ ముగురుకాల్వలను శూభ్రం చేస్తూ పారిశుధ్య పనుల్లో నిమగ్నమయ్యారు. ఎలాగైనా గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో పనులను వేగవంతంగా చేశారు.మండలంలోని14గ్రామపంచాయతీలకు గాను దాదాపు అన్ని గ్రామాల్లో సర్పంచ్లు తమ గ్రామాలను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడానికి పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. ముఖ్యం గా మేజర్ గ్రామపంచాయతీల్లో పారిశుధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

ప్రస్తుతం చేపడుతున్న పనులు..కాలనీల్లోని మురికి కాల్వల్లో, రోడ్లకు ఇరుపక్కల పేరుకుపోయి ఉన్న పారిశుధ్య సిబ్బందితో పాటు సర్పంచ్లు మురికి కాల్వలను శుభ్రం చేశారు. గత సర్పంచ్ల పదవీకాలం ముగిసిన తర్వాత ఆరు నెలలపాటు గ్రామాల ప్రత్యేక అధికారుల చేతిలో ఉండడం వల్ల ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయి పలు సమస్యలు నెలకొన్నాయి.కొత్త సర్పంచ్లు పదవి చేపట్టగానే వారికి అనేక సమస్యలు స్వాగతం పలికినప్పటికీ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. వీటితో పాటు గ్రామాల్లో మంచినీటి వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉండగా ప్రతి ఇంటికి నల్లా నీరు అందించే విధంగా కొత్త పైపులైన్లు వేయించి వేసవి కాలంలో నీటి ఎద్దడి ఏర్పడకుండా ఉన్న నీటిని సద్వినియోగం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రజల మధ్యన ఉంటూ గ్రామ అభివృద్ధి పనులు చేస్తున్న సర్పంచ్లను గ్రామస్తులు కొనియాడుతున్నారు

## గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో చేపట్టాలి

ప్రభాతవార్త సుబేదారి:



గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చేపట్టాలని అదనపు కలెక్టర్ నెమురుగొమ్ముల రవి అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షి ంచారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా చేపట్టాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలియజేస్తూ శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులచే జాతీయతా భావం పెంపొందించే సాంస్కృతిక కార్యమ్రాల ఏర్పాటు, అధికారులు, ఉద్యోగులకు ఉత్తమ సేవాపురస్కారాల విషయంలో ఉత్తమ సేవలు, పారామీటర్స్లో సాధించిన ప్రగతిని ప్రామాణికంగా తీసుకోవాలన్నారు. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిపై ప్రసంగ పాఠం తయారు చేసేందుకు నివేదిక వెంటనే సమర్పించాలన్నారు. పోలీసు శాఖ, హనుమకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి పోలీస్ పరేడ్ గ్రౌండ్స్, కలెక్టరేట్ల వద్ద వేదిక డెకరేషన్, మార్చ్ ఫాస్ట్, స్వాతంత్ర్య సమారయోధులకు సన్మానం, సీటింగ్ ఏర్పాట్లు, ఆర్ అండ్ బి శాఖ అధికారులు బారికేడింగ్, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మెడికల్ క్యాంప్ ఏర్పాటు, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు జనరేటర్ ఏర్పాటు, మున్సిపల్ శాఖచే విద్యుదీకరణ, త్రాగునీరు, శానిటేషన్, ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## కాజిపేట్ నూతన ఎమ్మార్వో మర్యాదగాపూర్వకంగా కలిసిన తొట్ల.రాజు యాదవ్



**కాజిపేట్ జనవరి17(ప్రభాతవార్త)**

కాజీపేట మండల్ నూతనంగా వచ్చిన ఎమ్మార్వో,సిహెచ్.రాజు నిమర్యాదగాపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసిన మాజీ కార్పొరేటర్ తెలంగాణ రాష్ట్ర ఓబిసి ప్రధాన కార్యదర్శి,తొట్ల.రాజు యాదవ్ హనుమకొండ మండల వైస్ ప్రెసిడెంట్,బిల్ల.రవీందర్ గడ్డం.ప్రభాకర్, కందగట్ల.సుదర్శన్ పాల్గొన్నారు.

## పత్రికా సోదరుల పాత్ర మరువలేనిది.

**కాజిపేట్ జనవరి17(ప్రభాతవార్త)**

58వ సీనియర్ జాతీయ ఖో ఖో పోటీలు ఐదు రోజుల పాటు విజయవంతంగా,నిర్వహించబడుతూ ఘనంగా ముగిసిన విషయం తెలిసిందే.ఈ ప్రతిష్ఠాత్మక జాతీయ స్థాయి ఖో ఖో పోటీలనువిజయవంతంగానిర్వహించడంలో తమ అమూల్యమైన సహకారాన్ని అందించిన పత్రికాసాహోదరులు,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు,మున్సిపల్ అధికారులు, సిబ్బంది,స్వచ్ఛంద సేవకులు, క్రీడాభిమానులు ఇతర సంబంధిత శాఖల అధికారులకు నిర్వాహక కమిటీ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.ప్రత్యేకంగా పోటీలకు విశేష ప్రచారం కల్పించి, క్రీడాకారుల ప్రతిభను ప్రజలకు చేరువ చేసిన పత్రికా సోదరుల పాత్ర మరువలేనిది.అలాగే పోటీల నిర్వహణకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించి, శాంతియుత వాతావరణంలో పోటీలు జరగడానికి సహకరించిన మున్సిపల్ యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు,తెలియజేస్తున్నాము.అందరి సహకారంతోనే 58వ సీనియర్ జాతీయ ఖోఖో పోటీలు ఎలాంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా,పూర్తయ్యాయి.భవిష్యత్తులో కూడా ఇలానే క్రీడల అభివృద్ధికి మీ అందరి సహకారం అందాలని ఆకాంక్షి స్తున్నాము.

## క్రాంతి భరత్ రాజ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

**కాజిపేట్ జనవరి17(ప్రభాతవార్త)**



63వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ క్రాంతి భరత్ రాజ్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ సయ్యద్ రజాలి (మాజీ కార్పొరేటర్ గుంటికుమారస్వామి)విచ్చేసి నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ.జూబ్లీ మార్కెట్.కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో జరిగిన అభివృద్ధిఫలాలను వివరించే ప్రతిబింబాలు చూపుతూ అభివృద్ధి ప్రదాత పశ్చిమ నియోజకవర్గ స్థానిక.ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చిత్ర బిందంతో కలిగిన క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ యొక్క కార్యక్రమానికి డివిజన్.నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.ఇమ్రాన్ బాబ్జానీ భాయ్ పాషా ఆర్ వెంకట్ ఇర్ఫాన్ భాయ్ శీను సంపత్ నవీన్ రియాజ్ షర్ఫుద్దీన్ జమా మజీద్ మూల్సాబ్ గుంటి సాయి రైస్.డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొని ఆవిష్కరించారు.

## తహసీల్దార్ ను కలిసిన నర్సక్కపల్లి సర్పంచ్

**.నడికుడ,జనవరి 17(ప్రభత వార్త):**

నడికుడ తహశీల్దార్ రాణి ని నర్సక్కపల్లి గ్రామ సర్పంచ్ కోడపాక ముత్యాలు ఐలయ్య శనివారం తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సంద ర్భంగా గ్రామంలో గల భూసమస్యల గూర్చి తహశీల్దార్ తో సర్పంచ్ చర్చించారు. అందుకు తహశీల్దార్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వర్ణం శ్రీధర్ రెడ్డి, బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, సీనియర్ నాయకుల ఐలయ్య,ఉన్నారు

# క్రీడలు మానసిక ఉల్లాసానికి జీవిత నైపుణ్యానికి పునాదులు

## వరంగల్ గ్రేటర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

**వరంగల్ సిటీ జనవరి 17 ప్రభాతవార్త**




క్రీడలు మానసిక ఉల్లాసానికి జీవిత నైపుణ్యానికి పునాదులు వేస్తాయని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. శనివారం ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా ఏడవ వార్షిక క్రీడా దినోత్సవం వేడుకలకు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. విద్యార్థుల చేత వివిధ రకాల క్రీడా విన్యాసాలతో పాటు క్రీడా జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యా విషయాలకే కాకుండా క్రీడలను కూడా అంతే స్థాయిలో ప్రోత్సహించాలని అన్నారు. చదువు, కెరీర్‌తో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలనీ తెలియజేశారు. అదే విధంగా ఇటీవల భారత మహిళా క్రికెట్ జట్టు వరల్డ్ కప్ గెలిచిన రోజు మనం చూశామని గుర్తు చేశారు. అందులో క్రికెట్ కంటే ఎక్కువగా గమనించిన విషయం దేశంలోని సగం ప్రజలు ఆ మ్యాచ్‌ను వీక్షి ంచారు. మన దేశ చరిత్రలో ఇంతవరకు మహిళల క్రికెట్‌కు ఇంతటి స్పందన రావడం ఎప్పుడూ జరగలేదు. అది నిజంగా గర్వించదగ్గ క్షణం. పురుషుల ఆధిపత్యంగా భావించే క్రీడలో మహిళలు ముందుకు వచ్చి తమ సత్తాను చాటుకుని, దేశానికి గర్వకారణంగా నిలిచారనీ కొనియాడారు. మానసిక ఆరోగ్యానికి ఆటలు ఎంతో దోహదము చేస్తాయని విద్యార్థి దశ నుండి విద్యతో పాటు క్రీడలలో కూడా పాల్గొని అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు. అలాగే పాఠశాల ప్ర ధా నో పా ధ్యా +యురాలు ఎల్.సరిత రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో చేపట్టిన ప్రణాళికలు, వాటి ప్రగతి, అమలు చేస్తున్న విధానాలను గురించి తెలుపుతూ రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్.పి. ఎస్. సొసైటీ కి చెందిన కార్య వర్గ సభ్యులు అపనేందర్ బాబు , హేమంత్ జలాన్, రామంతాపూర్ ప్రిన్సిపాల్ నరసింహ రెడ్డి క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు.

# వరంగల్ వార్త

## ప్లానిటోరియం పునరుద్ధరణ పనులను పూర్తి చేయండి

### నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

**వరంగల్ సిటీ జనవరి 17 ప్రభాతవార్త**



ప్లానిటోరియం పునరుద్ధరణ పనులను సకాలంలో పూర్తి చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శనివారం బల్దియా ఆవరణలోని ప్లానిటోరియం అభివృద్ధి పనులను కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి స్థితి గతులను మేయర్, కమిషనర్ లకు అధికారులు వివరిస్తూ మొత్తం పనులు చివరి దశకు చేరుకున్నాయని, ఇంటీరియర్ పనులు పూర్తి అయ్యాయని సివిల్ పనులు కూడా పూర్తి కావోచ్చాయని, తెలుపారు. అనంతరం మేయర్ మిగతా పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ఈ ఈ రవి కుమార్ డి ఈ లు రాజ్ కుమార్ రాగి శ్రీకాంత్ ఏ ఈ లు సంతోష్ కుమార్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మనిషి జీవితం చాలా విలువైనది

## సెంట్రల్ జోన్ డిసిపి దార కవి

**వరంగల్ క్రైం జనవరి 17 ప్రభాతవార్త**




మనిషి జీవితం చాలా విలువైనదని వాహనాలు నడిపే క్రమంలో జాగ్రత్తగా ఉండాలని సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత తెలిపారు. రాష్ట్ర పోలీస్ శాఖ చేపట్టిన అరివ్ అలివ్ నెస్ కాజీపేట పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక నర్సింగ్ కళాశాలలో రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహనా కల్పించే విధంగా విద్యార్థులకు వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సెంట్రల్ జోన్ డీసీపీ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల కారణంగా పెద్ద సంఖ్యలో యువతను కోల్పోతున్నామని, ఇందుకు కారణం యువత నిరక్ష ్యంగా వాహనాలు నడపడం కారణమని అన్నారు. రహదారి భద్రత విషయంలో ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని చిన్న నిరక్ష ్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందని ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. అనంతరం ఉత్తమమైన వ్యాసం వ్రాసిన విద్యార్థులకు డీసీపీ బహుమతి ప్రధానం చేశారు. ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీ సత్యనారాయణ, కాజీపేట ఇన్స్ స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ వెంకన్నతో పాటు కళాశాల ప్రిన్సిపాల్, అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలకు రిజర్వేషన్ కేటాయింపు

**వరంగల్ కలెక్టరేట్ ప్రభాతవర్త : 17 జనవరి 2026**

జిల్లాలోని వర్ధన్నపేట నర్సంపేట మున్సిపాలిటీలకు సంబంధించిన వార్డులకు డ్రాపద్ధతిలో రిజర్వేషన్ కేటాయింపు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మున్సిపల్ ఎన్నికల వార్డులకు డ్రా పద్ధతిలో రిజర్వేషన్లను కేటాయించారు.

**వర్ధన్నపేట మున్సిపాలిటీ (12 వార్డులు)**

ఎస్టీ : 2, 7, 8 (3)ఎస్సీ : 1, 12 (2)బీసీ : 11(1)జనరల్ : 3, 4, 5, 6, 9, 10(6)50 శాతం మహిళా రిజర్వేషన్ ప్రకారం 2, 4, 5, 9, 10, 12(6) వార్డులు మహిళలకు కేటాయించబడినట్లు తెలిపారు.

**నర్సంపేట మున్సిపాలిటీ (30 వార్డులు)**

ఎస్టీ (3) : 12, 13, 16ఎస్సీ (4) : 5, 22, 23, 30బీసీ (8) : 3, 8, 19, 24, 25, 27, 28, 29జనరల్ (15) : 1, 2, 4, 6, 7, 9, 10, 11, 14, 15, 17, 18, 20, 21, 2650 శాతం మహిళా రిజర్వేషన్ ప్రకారం డ్రా పద్ధతిలో 12, 5, 23, 8, 25, 27, 28, 1, 2, 9, 11, 14, 18, 20, 26 (15)వార్డులను మహిళలకు కేటాయించి నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, రిజర్వేషన్ల ప్రక్రియను ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో, వీడియో గ్రాఫీ మధ్య లాటరీ పద్ధతిలో పారదర్శకంగా నిర్వహించామని కలెక్టర్ తెలిపారుఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, వరంగల్ ఆర్డీవో సుమ, వర్ధన్నపేట నర్సంపేట మున్సిపల్ కమిషనర్లు సుధీర్ కుమార్, భాస్కర్‌తో పాటు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కేయూ చరిత్ర -పర్యాటక నిర్వహణ విభాగం మధ్య అవగాహన ఒప్పందం

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 17 ప్రభాతవార్త :**



తెలంగాణ ప్రభుత్వం వారసత్వ శాఖ, వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయం చరిత్ర – పర్యాటక నిర్వహణ విభాగం మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ అవగాహన ఒప్పంద పత్రాల మార్పిడి కార్యక్రమం శనివారం హైదరాబాద్‌లో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ ఐఏఎస్, కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ కె.ప్రతాప్‌రెడ్డి సమక్షంలో జరిగింది. విశ్వవిద్యాలయం తరఫున రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం, అలాగే వారసత్వశాఖ తరఫున డైరెక్టర్ ప్రొఫెసర్ కుతాడి అర్జున రావు కార్యక్రమంలో పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఆతిథ్య, పర్యాటక రంగాలకు విస్తృత అవకాశాలు ఉన్న నేపథ్యంలో ఈ అవగాహన ఒప్పందం ద్వారా ఇరు సంస్థలకు పరస్పర లాభం చేకూరనుందన్నారు. ఈ ఎంఓయు ద్వారా విద్యార్థులకు పురావస్తు ప్రదేశాలు, మ్యూజియంలు, వారసత్వ కట్టడాలకు ప్రత్యక్ష ప్రాప్యత లభించనుంది. అలాగే ఇంటర్న్‌షిప్ అవకాశాలు, ప్రాయోగిక శిక్షణతోపాటు దాగి ఉన్న, కొత్త పరిశోధనా రంగాలను అన్వేషించే అవకాశం కూడా కల్పించనుందన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ తాళ్లపల్లి మనోహర్, చరిత్ర –పర్యాటక నిర్వహణ విభాగాధిపతి డాక్టర్ చిలువేరు రాజ్‌కుమార్, ఉప సంచాలకుడు డాక్టర్ నాగరాజు, ఓఎస్‌డీ రాజు హాజరయ్యారు.

# కాలుష్య నియంత్రణ సభ్యులుగా ఆచార్య గాదె దయాకర్

## - దయకర్‌కు ఘనసన్మానం

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 17 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్సిటీ నుండి ఆచార్య దయాకర్ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అప్పిలేట్ అథారిటీ సభ్యునిగా నియమితులు కావడం కాకతీయ యూనివర్సిటీకి ఎంతో గర్వకారణం అని డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ ఆచార్య సమ్మయ్య తెలిపారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణమండలి సభ్యులు ప్రొఫెసర్ గాదె దయాకర్ ఫార్మసి కళాశాలను శనివారం సందర్శించిన సందర్భంగా డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ ఆచార్య సమ్మయ్య, ప్రిన్సిపాల్ ఆచార్య జానపద కృష్ణవేణి, అధ్యాపక బృందం ఆచార్య నర్సింహారెడ్డి, ఆచార్య షాయద, ఆచార్య నాగరాజు, ఆచార్య ప్రసాద్ లు గాదె దయాకర్‌ను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా గాదె దయాకర్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణ లతోపాటుఫార్మసి కళాశాల అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఘనసన్మానంలో డాక్టర్ సూర్యనారాయణ, డాక్టర్ సుజాత, డాక్టర్ ఉషాకిరణ్, డాక్టర్ సుకన్య, డాక్టర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీలతో సంక్రాంతి సంబరాలు

## ఉత్సాహంగా పాల్గొన్న డివిజన్ కాలనీ మహిళలు

**వరంగల్ సిటీ జనవరి 17 ప్రభాతవార్త**

సంక్రాంతి పండు సందర్భంగా గ్రేటర్ వరంగల్ మహా నగరంలోని 36వ డివిజన్ చింతల్ పరిధిలో ఆదేపు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ సీఐ శ్రీమతి కొడూరి సుజాత ముఖ్య అతిథిగా పాల్గొని సంప్రదాయ పండుగను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ముగ్గుల పోటీల్లో పాల్గొనడం శాంతోషం అన్నారు. స్థానిక సంప్రదాయాలు, మహిళల సృజనాత్మకతను వెలుగులోకి తీసుకొచ్చే ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి అవసరమని తెలిపారు ఇంటికే కాకుండా సొసైటీలో మహిళలు ముందంజలో ఉండడం గర్వించ దగ్గ విషయం అన్నారు. మహిళలు ఉద్యోగ వృత్తి రీత్య వాహనాలు నడిపే క్రమంలో ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వ్యవహారించాలని అన్నారు. అనంతరం ఆదేపు ఫౌండేషన్ చైర్మన్ ఆదేపు వెంకటేష్ మాట్లాడుతూ, సంక్రాంతి వంటి సంప్రదాయ పండుగల ద్వారా మన సంస్కృతి, ఐక్యతను భవిష్యత్ తరాలకు చేరవేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. మహిళల ప్రతిభను ప్రోత్సహించడమే ఫౌండేషన్ ప్రధాన లక్ష ్యమని ఆయన అన్నారు. ముగ్గుల పోటీలను జడ్జీల బృందం నిష్పక్షపాతంగా మూల్యాంకనం చేయగా, విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేశారు. పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులు అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిట్‌నెస్ ట్రైనర్ శ్రవంతి, ఆర్గనైజర్స్ చిదురాల రాజు, అంబటి మీనా, గుండేడి రాజు, సిద్ధరాజు, అనుమాండ్ల స్వాతి, సృజన, స్వాతి,లోకేష్, సిద్ధార్థ్, కొలేపాక శ్రావంతి, మాధవి, రవళి, లలిత, ధనలక్ష్మి ్మ, సాయి, రిథ్విక్, హరిత, భాను తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ల ఖరారు

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. శనివారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిజర్వేషన్ ఖరారు ప్రక్రియని పారదర్శకంగా కలెక్టర్ నిర్వహించారు. జిల్లా లోని జనగామ మున్సిపాలిటీలోని 30వార్డులు, స్టేషన్‌ఘనపూర్ మున్సిపాలిటీలోని 18వార్డుల రిజర్వేషన్ ఖరారులో భాగంగా మున్సిపాలిటీలకు సంబందించి వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ బీసీల డెడికేషన్ కమిషన్ ప్రకారం, ఎస్సీ, ఎస్టీలది 2011 జనాభ లెక్కలప్రకారం, మహిళ రిజర్వేషన్‌ను జీవో 9ప్రకారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లాటరీ ద్వారా కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలకు అనుగుణంగా రిజర్వేషన్ కేటాయింపులు చేశామని, ఈ సందర్భంగా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, ఆర్డీవోలు,



మున్సిపల్ కమిషనర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపల్ రిజర్వేషన్ల వివరాలు ఈవిధంగా ఉన్నాయి.

**- జనగామ మున్సిపాలిటీలో వార్డుల వారీగా రిజర్వేషన్లు..:**

జనగామ మున్సిపాలిటీలో మొత్తం 30వార్డులు ఉండగా వాటిలో 1వ వార్డు - ఎస్టీ (జనరల్), 2వార్డు - ఎస్సీ(జనరల్), 3వార్డు - బీసీ (మహిళ), 4వార్డు - బీసీ (మహిళ), 5వార్డు - ఎస్సీ(జనరల్), 6వార్డు - బీసీ (జనరల్), 7వార్డు - బీసీ(మహిళ), 8వార్డు -ఎస్సీ(మహిళ), 9వార్డు - జనరల్ (మహిళ), 10వార్డు - ఎస్సీ(మహిళ), 11వార్డు - జనరల్ (మహిళ), 12వార్డు - జనరల్ (మహిళ), 13వార్డు - జనరల్, 14వార్డు - జనరల్, 15వార్డు - జనరల్, 16వార్డు - జనరల్ (మహిళ), 17వార్డు - ఎస్సీ(జనరల్), 18వార్డు - బీసీ (జనరల్), 19వార్డు - జనరల్ (మహిళ), 20వార్డు - బీసీ(మహిళ), 21వార్డు - జనరల్ (మహిళ), 22వార్డు - జనరల్ (మహిళ), 23వార్డు - జనరల్, 24వార్డు - జనరల్ (మహిళ), 25వార్డు - బీసీ (జనరల్), 26వార్డు - బీసీ(జనరల్), 27వార్డు - జనరల్, 28వార్డు - జనరల్ (మహిళ), 29వార్డు - బీసీ (జనరల్), 30వార్డు - జనరల్ గా రిజర్వేషన్లు ఖరారు చేశారు.

**- స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీలో వార్డుల వారీగా రిజర్వేషన్లు..:**

స్టేషన్‌ఘన్‌ఫూర్ మున్సిపాలిటీలో మొత్తం 18వార్డులు ఉండగా వాటిలో 1వ వార్డు - ఎస్సీ (జనరల్), 2వార్డు - ఎస్సీ(జనరల్), 3వార్డు - ఎస్సీ (మహిళ), 4వార్డు - బీసీ (మహిళ), 5వార్డు - జనరల్ (మహిళ), 6వార్డు - జనరల్, 7వార్డు - బీసీ (మహిళ), 8వార్డు - జనరల్, 9వార్డు - జనరల్, 10వార్డు - ఎస్సీ (మహిళ), 11వార్డు - జనరల్ (మహిళ), 12వార్డు - జనరల్ (మహిళ), 13వార్డు - ఎస్సీ (జనరల్), 14వార్డు - జనరల్ (మహిళ), 15వార్డు - జనరల్ (మహిళ), 16వార్డు - ఎస్టీ (జనరల్), 17వార్డు - జనరల్ (మహిళ), 18వార్డు - బీసీ (జనరల్) గా రిజర్వేషన్లు ఖరారు చేశారు.

# పదవుల్లో సతులు..! పెత్తనం చెలాయిస్తున్న పతులు..!!


**- ఇళ్లకే పరిమితమవుతున్న మహిళా ప్రజాప్రతినిధులు**

**- జీపీ మొదలుకొని నామినేటెడ్ పోస్టుల వరకు ఇదేతంతు..!**

**- విధినిర్వహణలో సమస్యలు ఎదుర్కొంటున్న అధికారులు**

**బచ్చన్నపేట, జనవరి 17 ప్రభాతవార్త :**

రాజకీయంగా మహిళలకు చేయూతనివ్వాలని, అవకాశాలు కలిపించాలని 50శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించినప్పటికీ ఆ లక్ష్యం కొన్నిచోట్ల పక్కదారిపడుతోంది. పదవుల్లో భార్యలున్నప్పటికీ భర్తలే స్థానిక సంస్థలపాలనలో వారి పెత్తనం చూపిస్తున్నారు. దీంతో ప్రజాబలంతో గెలిచిన మహిళ ప్రజాప్రతినిధులు ఇంటికే పరిమితం అవుతుండగా భర్తలే



సర్పంచ్‌లుగా, వార్డు సభ్యులుగా పెత్తనం చెలాయిస్తున్నారు. చివరకు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సైతం వారి చేతులమీదుగానే నడిపిస్తున్నారు. దీంతో మహిళలు రాజకీయంగా పదవుల్లో ఉన్నా పాలనలో స్వతంత్రంగా వ్యవహరించలేక సతమతమవుతున్నారు. అటు ఎన్నుకున్న ప్రజలకు, కట్టుకున్న భర్తలకు మధ్య నలిగిపోతున్నారు. జిల్లాలో పలు పంచాయతీల్లో సర్పంచ్‌లు మహిళలు అయినా గ్రామాల్లో వారి భర్తలే పెత్తనం చెలాయిస్తున్నారు. పంచాయతీలో పర్యటనలు, కార్యదర్శులకు, అంగన్‌వాడీ టీచర్లకు, ఏఎన్‌ఎంలకు గ్రామంలో ఏపని అయినా మహిళసర్పంచ్‌ల భర్తలు చెప్పిందే ప్రభుత్వ ఉద్యోగులు చేయాల్సిన పరిస్థితి ఉంది. వాస్తవానికి ఎన్నికైన సర్పంచ్ స్థానికంగా పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులకు ఆదేశాలు ఇవ్వాల్సి ఉండగా సర్పంచ్ భర్తలు చెప్పిందే కిందిస్థాయి ఉద్యోగుల చేయక తప్పడంలేదు. ఇక మండలస్థాయిలో పేరుకు పదవుల్లో మహిళలున్నా పలుచోట్ల భర్తలు శాసిస్తున్నారు. మండల అధికారులకు సైతం మహిళ ప్రజప్రతినిధుల భర్తలు తాముచెప్పినట్టు చేయాలని, లేకుంటే బదిలీ వేటు ఉంటుదని బెదిరిస్తున్నారు. మండల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, నిధుల కేటాయింపుల్లో కూడా అధికారులకు పతులు చెప్పిందే వేదం, ఎన్నికైన మహిళ ప్రజాప్రతినిధులు సంతకాలకే పరిమితమవుతున్నారు. మహిళలు ఎన్నికైనా ఆయా డివిజన్లు, వార్డుల్లో పర్యటనలు, మంత్రులు, ఎమ్మెల్యేలు వచ్చినప్పుడు కూడా మహిళ ప్రజాప్రతినిధుల భర్తలే పాల్గొంటుండడం విశేషం.

# ప్రభుత్వంలో విలీనంచేయాలని ఆర్‌టీసీ కార్మికుల నిరసన

**- గవర్నర్‌కు పోస్టుకార్డుల ద్వారా వినతి**

**జనగామ టౌన్, జనవరి 17 ప్రభాతవార్త :**

ఆర్‌టీసీ కార్మికలను ప్రభుత్వంలో విలీనం చేసేలా గవర్నర్ చొరువ చూపించాలని కోరుతూ శనివారం జనగామ టీఎస్‌ఆర్‌టీసీ కార్మికులు గవర్నర్‌కు పోస్టుకార్డు ఉద్యమం ద్వారా నిరసన తెలిపారు. ఈసందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని గత ప్రభుత్వం అపాయింటెడ్ డే ప్రకటించకుండానే పోయిందని, కాగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచినవెంటనే ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని



తెలిపి ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. దీంతో ఆర్టీసీ కార్మికులు మాత్రం చాలీచాలని జీతాలతో కుటుంబాలను పోషించుకోలేక పోతున్నామన్నారు. ఇప్పటికీ రెండు పీఆర్‌సీలు ఇవ్వలేదని, ఇటు పిఆర్‌సి లేక అటు విలీనం చేయక ఆర్థికంగా కష్టాలపాలయ్యామని తెలిపారు. పిల్లలను కనీసం మంచిస్కూల్‌లో చదివించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా మా బ్రతుకులను అలోచించి అపాయింట్మెంట్ డే ప్రకటించి ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసేలా గవర్నర్ చొరువచూపి మమల్ని ఆదుకోవాలని జనగామ డిపో కార్మికులు గవర్నర్‌కు పోస్టుకార్డులు రాసి నిరసన తెలిపారు. నిరసన కార్యక్రమంలో గిరిమల్లె రాజు, బి.రామకృష్ణ, ఈ.రాజయ్య, మధుసూదన్, గౌస్ సంధాని, పి.కృష్ణ, సంపత్, బలరాం, నర్సింగరావు, ఫైసల్, హరీష్, సదయ్య, దత్తు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుభద్రత.. ప్రమాదాల నివారణపై వ్యాసరచన పోటీలు

**రఘునాథపల్లి, జనవరి 17 ప్రభాతవార్త :**రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ అనే అంశంపై ఎస్ఐ డి.నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం రఘునాథపల్లి మండలకేంద్రంలోని జడ్పీ హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు రోడ్డు భద్రత అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా పోటీల్లో ప్రతిభ కనబరిచిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ఎస్ ఐ బహుమతులను అందచేశారు.

## జనగామ వార్త



## జిల్లా విద్యార్థులు దక్షిణభారతస్థాయి సైన్స్‌ఫెయిర్ ఎంపిక గర్వకారణం



**జనగామ టౌన్, జనవరి 17 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాకు చెందిన విద్యార్థులు జాతీయ, దక్షిణ భారతస్థాయి సైన్స్ ఫెయిర్‌లకు ఎంపిక కావడం గర్వకారణమని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ హర్షం వ్యక్తంచేశారు. కేజీబీవీ జనగామకు చెందిన జి. అక్షిత ఇన్స్పైర్ విభాగంలో " అడ్జస్టబుల్ బైక్ సైడ్‌స్టాండ్ " కాన్సెప్ట్‌తో జాతీయస్థాయికి ఎంపిక కాగా, జాతీయ బాలల సైన్స్ ఫెయిర్ విభాగంలో శ్రీనివాస చారి టీఎల్‌ఎం, కె. మయూరి " మ్యాన్ మేడ్ ఓజోన్‌లేయర్ " ప్రాజెక్టులతో అరబిందో హైస్కూల్ తరఫున సదర్న్ ఇండియా సైన్స్ ఫెయిర్‌కు ఎంపికయ్యారు. శనివారం విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్లను కలిసిన విద్యార్థులు ఈ నెల 19నుంచి ప్రారంభమయ్యే సదర్న్ ఇండియా సైన్స్ ఫెయిర్‌లోనూ ప్రతిభను చాటాలని వారు ఆకాంక్షించారు.

## కొనసాగుతున్న రోడ్డుభద్రత మాసోత్సవాలు..

**జనగామ టౌన్, జనవరి 17 ప్రభాతవార్త :**




జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా శనివారం రవాణ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో గల పలు పొల్యూషన్ టెస్టింగ్ సెంటర్స్ వారికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జనగామ రవాణశాఖ అధికారులు మాట్లాడుతూ బిఎస్ ఫోర్ వెహికల్స్ ప్రతీ ఆరునెలలకు ఒకసారి, బిఎస్ 6 వెహికల్స్ ప్రతి సంవత్సరానికి ఒకసారి తప్పనిసరిగా రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో రవాణశాఖ ఏఎంవిఐ శ్వేత, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫుడ్‌సేఫ్టీ జిల్లా అధికారి తనిఖీలు

**బచ్చన్నపేట, జనవరి 17 ప్రభాతవార్త :**

హోటళ్లలో, సూపర్‌మార్కెట్లలో ఫుడ్ సేఫ్టీ జిల్లా అధికారి చుక్కల వినీల్ శనివారం తనిఖీలు నిర్వహించారు. బచ్చన్నపేట మండలకేంద్రంలోని పలుహోటళ్లలో, సూపర్ మార్కెట్లలో శనివారం ఫుడ్‌సేఫ్టీ జిల్లా అధికారి



తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా పరిశుభ్రత సరిగా పాటించని వారికి నోటీసులు అందజేశారు. అలాగే ఆహార పదార్థాల తయారీలో వాడుతున్న నిషేధించబడిన రంగులు, గడువు ముగిసిన ఉత్పత్తులను పారవేశారు. ఇలాగే కొనసాగితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆహార వ్యాపారస్థులు ఫుడ్‌సేఫ్టీ లైసెన్సు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. లేనిచో వారికి భారీమొత్తంలో జరిమానా విధించనున్నట్లు హెచ్చరించారు.

# రాభోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

నర్సంపేట, జనవరి 17, ప్రభాతవార్త



బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రాభోయే మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం మహేశ్వరం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నేతలతో సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ మహేశ్వరం గ్రామం నర్సంపేట మున్సిపాలిటీలో కలిసిన అనంతరం మూడూ వార్డులుగా మహేశ్వర గ్రామం మున్సిపాలిటీలో విలీనం చేయడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికలలో మహేశ్వరం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ విజయ అవకాశాలపై గ్రామా నాయకులతో చర్చించారు. మహేశ్వర గ్రామంలో బిఆర్ఎస్ బలంగా ఉందని మూడు వార్డులలో తప్పక విజయం సాధిస్తామని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. మహేశ్వరం గ్రామాన్ని బిఆర్ఎస్ పార్టీ అన్ని విధాలుగా అభివృద్ధి చేసిందన్నారు, నర్సంపేట మున్సిపాలిటీ ప్రజలు బిఆర్ఎస్ పార్టీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు. హామీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం పైన ప్రజలకు నమ్మకంపోయిందన్నారు. మళ్ళీ రాబోయే మన ప్రభుత్వంలో మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షుడు, మాజీ పాక్స్ చైర్మెన్, మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ, మండల పార్టీ కార్యదర్శి, క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచ్, గ్రామా పార్టీ అధ్యక్షుడు, మండలనాయకులు, నియోజకవర్గయూత్ నాయకులు, గ్రామా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# హామీలను విస్మరించిన పార్టీలను ఓడించాలి

**-ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

నర్సంపేట, జనవరి 17, ప్రభాతవార్త




ఎన్నికల్లో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక విస్మరించిన పార్టీలను మునిసిపల్ ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి రాజకీయ విలువలను కాపాడడానికి ఎంసిపిఐ(యు) బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. శనివారం నర్సంపేట మున్సిపల్ పరిధిలోని మాదన్నపేట ఎంసిపిఐ(యు) ముఖ్య కార్యకర్తల సమావేశం గ్రామ కార్యదర్శి అనుమాల రమేష్ అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పట్టణ ప్రజా సమస్యలను విస్మరించిన ప్రభుత్వ యంత్రాంగం మాదన్నపేట మహేశ్వరం రాజ పల్లె నాగూర్ల పల్లె పర్శ నాయక్ తండా తదితర గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేసి ఆయా గ్రామాల అభివృద్ధిని నీరుగార్చారని, గ్రామీణ ఉపాధి హామీ పథకం లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ పరిధిలో జనాభా పెరుగుతుండగా కనీస సౌకర్యాలు ఉపాధి తగ్గిపోతున్నాయని కానీ ఎన్నికలు రాగానే పాలక పార్టీలు విపరీతంగా డబ్బు మద్యం ఇతర ప్రలోభాలతో గెలిచి మరింత దోచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని పట్టణ ఓటర్లు ప్రజలు అప్రమత్తం కావాలని లేకపోతే అనేక ఇబ్బందులకు గురవుతామని అన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఎంసిపిఐ(యు) కలిసి వచ్చే వామపక్ష కమ్యూనిస్టు పార్టీలను సామాజిక శక్తులను కలుపుకొని పోటీ చేస్తుందని, ఓట్లు సీట్లు అధికారం లక్ష్యం కాకుండా రాజకీయ విలువలు, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎన్నికలను ఉపయోగించుకోవాలని అన్నారు. నర్సంపేట పట్టణ సమగ్రాభివృద్ధికి పాటుపడాలంటే చిత్తశుద్ధి కలిగిన ఎంసిపిఐ(యు) బలపరిచిన అభ్యర్థులను ఆదరించి గెలిపించాలని ఆ దిశలో కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమోళి, జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం, మాజీ సర్పంచ్ కర్నే సాంబయ్య, నాయకులు కేశెట్టి శ్రీను, గుర్రం రవి, కందికొండ సాంబయ్య, వక్కల రాజమోళి తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారం మరువలేనిది



**ఖ-గౌరవ అధ్యక్షుడు దాము సాంబయ్య**

నల్లబెల్లి, జనవరి 17, ప్రభాతవార్త

గత సుమారు 25 సంవత్సరాల నుండి యువ జ్యోతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడలకు తనను ఆర్థికంగా ప్రోత్సహిస్తూ ముందుకు నడిపేలా చేసిన దాతల సహకారం మరవలేనిదని యువ జ్యోతి యూత్ క్లబ్ గౌరవాధ్యక్షుడు దామ సాంబయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ నల్లబెల్లి మండల కేంద్రంలోని యువజ్యోతి క్లబ్ నెలకొల్పి 34 సంవత్సరాలు గడుస్తుందని ఆనాటి యువత తోపాటు యూత్ క్లబ్ సభ్యులు ప్రస్తుతం ఆయా రంగాలలో రాణిస్తూ వృత్తిరీత్యా వేరువేరు ప్రదేశాల్లో ఉంటూ తనను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న క్రీడలకు ఆర్థిక సాయం అందజేయడంతో పాటు ప్రోత్సహిస్తున్న వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సంవత్సరం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని యువజ్యోతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడలకు ఆర్థిక సాయం అందించి ప్రోత్సహించిన కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి మాజీ సభ్యుడు డాక్టర్ గుండాల మదన్ కుమార్ తన తండ్రి గుండాల నరసయ్య జ్ఞాపకార్థం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు. క్యాతం శ్రీనివాస్ తన తండ్రి క్యాతం. సూరయ్య జ్ఞాపకార్థం, వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి రుద్రగూడెం గ్రామానికి చెందిన గందె. శ్రీనివాస గుప్తా తన తల్లి గందె. రాజలక్ష్మి జ్ఞాపకార్థం, మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు పోతునూరి రమేష్, వారి తల్లి పోతునూరి సరోజన, జ్ఞాపకార్థం ఈ క్రీడలకు ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు సాంబయ్య పేర్కొన్నారు. వీరితోపాటు మరికొంతమంది ఆర్థిక చేయూతనందించడంతోపాటు తనను ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. సహాయ సహకారాలు అందించిన అందరికీ పేరుపేరునా యువజ్యోతి యూత్ క్లబ్ తరఫున దామ సాంబయ్య ధన్యవాదాలు తెలియజేశారు.

# విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగులకు పెండింగ్ బకాయిలను చెల్లించాలి

నర్సంపేట, జనవరి 17, ప్రభాతవార్త



విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగులకు పెండింగ్ బకాయిలను చెల్లించాలని రాష్ట్ర ప్రతినిధి పట్టాబి లక్ష్మయ్య అన్నారు. శనివారం రాష్ట్ర సారధ్య కమిటీ ఆదేశానుసారం విశ్రాంతి ఉద్యోగుల బకాయిల చెల్లింపుకొరకై అన్ని బస్ డిపోల వద్ద సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేసుకొని విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన బకాయిల గూర్చి విజ్ఞాపన పత్రం డిపో మేనేజర్‌కు, సెక్యూరిటీ విజిలెన్స్‌కు ఇచ్చు కార్యక్రమంలో భాగంగా నర్సంపేట డిపో ఆర్‌పిఎస్ 2017 ఏరియర్స్, గ్రాజిటీ, లీవ్ ఎన్కాష్మెంట్, డిఫరెన్స్ డబ్బులు వెంటనే ఇవ్వాలని, పిఎఫ్ పెన్షన్ విషయంలోనీ ఇబ్బందులను తొలగించాలని కోరుచూ డిపో సెక్యూరిటీ విజిలెన్స్‌కు, డిపో మేనేజర్‌కి విజ్ఞాపన పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రతినిధి పట్టాభి లక్ష్మయ్య, జిల్లా ప్రతినిధి రవీందర్ డిపో ప్రతినిధులు ఏవై స్వామి, ఎస్ వి చారి, ఏ సాంబయ్య, ఎ కే స్వామి, దయానంద్, మోహనా చారి, జె శ్రీనివాస్ రెడ్డి, సాదిక్ పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

# ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులు పాత్రికేయులు



నల్లబెల్లి, జనవరి 17, ప్రభాతవార్త

సమాజంలోని సమస్యలను వెలికి తీసి ఆ సమస్యల పరిష్కారం కోసం ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిల వివరించేవారే పాత్రికేయలని నల్లబెల్లి మండల తాసిల్దార్ ముప్పు కృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం వార్త దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తాసిల్దార్ మాట్లాడుతూ. సకల దౌర్జన్యాలపై సమరభేరి అనే నినాదంతో ప్రజల్లోకి వచ్చిన పత్రిక వార్త దినపత్రిక అని ఆయన గుర్తు చేశారు. ప్రజలను తట్టి లేపే విధంగా వార్తా కథనాలు అనేకంగా వార్త దినపత్రికలో ప్రచురితమవుతాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తో పాటు సంక్రాంతి పండగ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర శుభాకాంక్షలు మండల ప్రజలతో పాటు వార్త యాజమాన్యానికి ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ మాడ సంపత్. వివిధ గ్రామాల గ్రామ పరిపాలన అధికారులు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

నల్లబెల్లి, జనవరి 17, ప్రభాతవార్త





డిబక్రాటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల కమిటీని ఆ సంఘం ఎన్నికల అధికారి పి యాకూబ్ రెడ్డి. పి కిషన్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కార్యాలయ ప్రాంగణంలో భోజన విరామ సమయంలో డిటిఎఫ్ మండల కమిటీ ఎన్నికలు నిర్వహించినట్లు వారు తెలిపారు మండల అధ్యక్షులుగా రుద్రగూడెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కందుల గోవర్ధన్. ప్రధాన కార్యదర్శిగా మేడపెల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు పూజారి రవి లను ఎన్నుకున్నట్లు అదేవిధంగా ఉపాధ్యక్షులుగా జిల్లా పరిషత్ హై స్కూల్ నారక్కపేట ఉపాధ్యాయుడు పెండ్యాల మహేందర్. ఉపాధ్యక్షురాలుగా జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్ శనిగరం ఉపాధ్యాయురాలు బి సుధారాణి తో పాటు కార్యదర్శులుగా ఎం మనోహర్ స్వామి. బానోతు రవిలాల్. బి నరసింహ లను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. జిల్లా కౌన్సిలర్స్ డి. మహేందర్ రెడ్డి. తంగేళ్ల అరుణాదేవి. జె.వి.ఆర్ ఫ్రాన్సిస్. ఆడిట్ కమిటీ కన్వీనర్. కే చందర్. సభ్యులుగా ఎన్ ప్రశాంత్. బి సోమ లను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి తో పాటు ఎన్నికల పరిశీలకులు పేర్కొన్నారు. తమపై నమ్మకంతో మా నూతన కమిటీకి సహకరించిన తోటి సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసినట్లు నూతన కమిటీ అధ్యక్షులు కందుల. గోవర్ధన్. ప్రధాన కార్యదర్శి పూజారి.రవి. లు పేర్కొన్నారు.

# బిల్లు రాలేదని పాఠశాల గేటుకు తాళం

చెన్నారావుపేట, జనవరి 17, ప్రభాతవార్త

నిర్మాణం చేపట్టిన భవనానికి ఇంత వరకు బిల్లు రాకపోవడంతో నిరసనగా కాంట్రాక్టర్ పాఠశాల గేటుకు తాళం వేసిన సంఘటన మండలంలోని లింగపురం గ్రామంలో నెలకొంది. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ఇదే గ్రామానికి చెందిన పాఠశాల మాజీ ఎస్ఎంసీ చైర్మన్ నమీండ్ల సురేష్ నిర్మాణం పనులు చేపట్టి సుమారు రెండు ఏండ్లు దాటిపోయిన ఇంత వరకు బిల్లు రాలేదన్నారు. పలు మార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఏమాత్రం స్పందన లభించలేదన్నారు. దీంతో విసిగి వేసారిన సురేష్ పాఠశాల గేటుకు తాళం వేసి నిరసన తెలిపారు. కాగా లోపలికి వెళ్లాల్సిన విద్యార్థులు, ఉపాధ్యాయులు అక్కడే ఉండిపోయారు. విషయం తెలుసుకున్న మండల విద్యాశాఖాధికారిని సరళ సంబంధిత వ్యక్తితో మాట్లాడి నచ్చచెప్పడంతో గేటుకు తాళం తీశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని ఆయన పేర్కొన్నారు.

# మౌలిక సదుపాయాల అభివృద్ధే లక్ష్యం

### అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే

భూపాలపల్లి, జనవరి 17, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో మౌలిక సదుపాయాల అభివృద్దే లక్ష ్యంగా పనిచేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వేశాలపల్లి, పెద్దకుంటపల్లి, జంగేడు లో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మున్సిపాలిటీ ల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. రోడ్ల విస్తరణ, సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సౌకర్యాలు, కమ్యూనిటీ హాల్స్ తదితర పనులు ఈ అభివృద్ధి కార్యక్రమాలలో భాగమని పేర్కొన్నారు. గత ప్రభుత్వాల హయాంలో నిర్లక్ష్యానికి గురైన భూపాలపల్లి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష ్యమని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రతి రూపాయి ప్రజల సంక్షేమానికే ఖర్చు చేస్తున్నామని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి అయ్యేలా అధికారులకు సూచనలు చేసినట్లు తెలిపారు. ప్రజలు కూడా సహకరించి అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.!!



**కొత్త రేషన్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే**

మున్సిపాలిటీ పరిధిలోని వేశాలపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీలో కొత్తగా ఏర్పాటు చేసిన రేషన్ షాపును ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వేదికపై ఎమ్మెల్యే మాట్లాడారు. పేదలు, మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా, సమర్థవంతంగా చేరాలన్నదే ప్రజా ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. రేషన్ షాపుల ద్వారా నిత్యావసర వస్తువులు సులభంగా అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా రేషన్ సరుకులు పొందేందుకు అధికార యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేస్తోందని, సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు.

**ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే**

యువతను క్రీడల వైపు ప్రోత్సహించడమే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పునాది అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జంగేడు క్రికెట్ అసోసియేషన్ వారి ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని క్రికెట్ ఆడారు. అనంతరం కేకు కోసి పలువురు క్రీడాకారులకు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...క్రికెట్ వంటి క్రీడలు యువతలో క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు. క్రీడాకారులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. జంగేడు క్రికెట్ అసోసియేషన్ సేవలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు.

**మద్యపానవ్యసన విముక్తి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

మాదక ద్రవ్యాలు మరియు మద్యపాన వ్యసనాల వల్ల సమాజంలో అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని, యువత భవిష్యత్తును కాపాడుకోవాలంటే వ్యసన విముక్తి అత్యంత అవసరమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంజూరునగర్ లో సంఘమిత్ర వాలంటరీ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మాదక ద్రవ్యాల మరియు మద్యపాన వ్యసన విముక్తి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా వ్యసనాలకు బానిసైన వారికి వైద్య చికిత్సతో పాటు మానసిక సలహాలు, పునరావాస సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...వ్యసనాలు వ్యక్తినే కాదు, కుటుంబాన్ని, సమాజాన్ని నాశనం చేస్తాయన్నారు. ఇలాంటి కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా బాధితులను సక్రమ మార్గంలోకి తీసుకురావడం మన బాధ్యతన్నారు. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా సరైన దిశలో నడిపించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందన్నారు.




## రిటైర్ మెంట్ బెనిఫిట్స్ ను అందించాలి

### ఆర్టీసీ అధికారులకు విశ్రాంత ఉద్యోగుల వినతి

భూపాలపల్లి రూరల్, జనవరి 17, ప్రభాతవార్త:



భూపాలపల్లి ఆర్టీసీ డిపోలో అనేక ఏళ్లు పాటు విధులు నిర్వర్తించి రిటైర్మెంట్ పొందిన ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ను వెంటనే అందించాలని డిపో విశ్రాంత ఉద్యోగులు కోరారు. ఈ మేరకు శనివారం భూ పాలపల్లి ఆర్టీసీ డిపో అధికారులకు వినతి పత్రాన్ని అందించారు. 2017 నుండి ఇప్పటి వరకు 9 సంవత్సరాలుగా సెటిల్మెంట్లు అన్నియూ సకాలంలో రాక అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. ఈ విషయంలో వెంటనే చొరవ చూపి వెంటనే తమ సమస్యలన పరిష్కరించాలని కోరారు. విశ్రాంత ఉద్యోగులు కె. సదయ్య, కె. స్వామి, మల్లయ్య, రాములు, రవిందర్, సమ్మయ్య పాల్గొన్నారు..

## విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రజాబాట

భూపాలపల్లి రూరల్, జనవరి 17, ప్రభాతవార్త:




భూపాలపల్లి మండలంలోని గుర్రంపేట గ్రామంలో ప్రజాబాట కార్యక్రమంలో ఎస్.ఎస్ నెంబర్ 28 /25కేవిఏ డిటీఆర్ క్రింద లైన్ కు తగిలే చెట్టుకొమ్మలు కొట్టివేయడం జరిగింది మరియు లూస్ లైన్ ఉంటే సరిచేయటం జరిగింది. ఎల్ టి లైన్ లో మిడిల్ పోల్స్, మరియు రోడ్ క్రాసింగ్ పోల్స్ కొరకు ఎస్టిమేషన్ పంపించి మిడిల్ పోల్స్, మరియు రోడ్ క్రాసింగ్ పోల్స్ వేస్తాము అని చెప్పారు, విద్యుత్ షాక్ కు గురికాకుండా ఉండడానికి కనీస జాగ్రత్తలు తీసుకోవాలని రైతులు వ్యవసాయ బావుల వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్స్ ఫ్యూస్ బూర్న్ అయినపుడు ఫ్యూజలను వెంటనే వేయవద్దని వెంటనే విద్యుత్ సిబ్బందికి తెలియపర్చాలి, తెగిఫున్న లైన్ను తాకకూడదు వెంటనే విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని అన్నారు. రైతులు జాయింట్ ఉన్న సర్వీస్ వైర్స్ ను వెంటనే మార్చాలని అన్నారు. విద్యుత్ వినియోగదారుల్లు ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని అన్నారు. సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1912 కి సంప్రదించాలని అన్నారు. గుర్రంపేట గ్రామ సర్పంచ్ కోడూరి రమేష్, విద్యుత్ శాఖ భూపాలపల్లి సర్కిల్ ఎస్ ఏ ఓ లకపతి , విద్యుత్ శాఖ భూపాలపల్లి రూరల్ సబ్ ఇంజనీర్ గుగులోత్ నాగేష్ ,సిబ్బంది రవి అసిస్టెంట్ లైన్ మాన్, రవి కట్టర్, , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి, జనవరి 17, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డు జవహర్నగర్ కాలనీ లో పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ అధ్యక్షతన రమణన్న బస్తీబాట కార్యక్రమం నిర్వహించగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండేళ్ల ప్రభుత్వ పాలనలో పట్టణాల పరిస్థితి అధోగతికి చేరిందని, కనీస మౌలిక వసతులు కూడా ప్రజలకు అందించలేక ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్యం వంటి సమస్యలు రోజు రోజుకు పెరిగిపోతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ప్రజలు సమస్యలు చెబుతుంటే ఇక్కడ ఓట్లేన్ని అని అడుగుతుండు, అలా ఉంది ప్రస్తుత పాలకుల పరిస్థితి. ఏమి చేయాలన్న ఓట్లు రావాలి అనే పద్ధతి వ్యవహరిస్తుంది. ప్రభుత్వం మోనంగా ఉండటం, అధికార యంత్రాంగం, నిరక్ష ్యంగా వ్యవహరించడం దురదృష్టకరం. బిఆర్ఎస్ ప్రభుత్వం మా హయాంలో పట్టణ అభివృద్ధికి కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. ప్రజలపై భారం మోపడం తప్ప అభివృద్ధి చేయడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇకనైనా ప్రజలు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని గుర్తించి ప్రశ్నించాలన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపించి అబ్బద్దాల పునాదులపై వెలిసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ఓట్లు పెట్టి ప్రజలను మభ్యపెడుతున్న రేవంత్ రెడ్డిని అదాపాతాళానికి తొక్కాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్ నిర్మాణానికి భూమి వితరణ

### భూదాతలను సన్మానించిన సర్పంచ్ శంకర్

రేగొండ జనవరి 17 ప్రభాతవార్త :



గోరి కొత్తపల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ నిర్మించేందుకు మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి రెండు ఎకరాల భూమిని వితరణ చేశారు. సులేమాన్ గోరి వారసులు ఖుస్రు హసన్, ఖుర్రమ్ హసన్ లు తమకున్న 1503 సర్వే నెంబర్లు రెండు ఎకరాల భూమిని పోలీస్ స్టేషన్ నిర్మించేందుకు వితరణ చేశారు. భూపత్రాలను స్థానిక సర్పంచ్ నిమ్మల శంకర్, ఘనపూర్ సీఐ కరుణాకర్ రావు, ఎస్సై దివ్య కు అందజేశారు. భూ దాతలకు సర్పంచ్ శంకర్ శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు హమీద్, నిజం పల్లి సర్పంచ్ సునీత రవి, గ్రామస్తులు కట్ల తిరుపతి, సాదు కిట్టు, తోట వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మహదేవపూర్, జనవరి 17, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలంలోని విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ శాఖ అధికారులు కీలక సూచన చేశారు. ఉప కేంద్రాల(సబ్‌స్టేషన్లు) అత్యవసర మరమ్మత్తుల కారణంగా నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని పేర్కొన్నారు. నేడు మధ్యాహ్నం 12గంటల నుండి 1 గంట వరకు మహదేవపూర్, కాళేశ్వరం, సూరారం సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లనున్నట్లు మహదేవపూర్ విద్యుత్ శాఖ అధికారులు శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. సబ్‌స్టేషన్ల నిర్వహణ, మరమ్మత్తు పనుల దృష్ట్యా ఒక గంట పాటు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కావున వినియోగదారులు ఈ సమయాన్ని గమనించి, విద్యుత్ శాఖకు సహకరించవలసిందిగా కోరారు. పనులు పూర్తియిన వెంటనే సరఫరాను పునరుద్ధరిస్తామని వారు తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య**

గార్ల,జనవరి17,ప్రభాతవార్త: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో తహశీల్దారు శారధ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని సర్పంచ్ బానోత్ పార్వతిహతిరాం నాయక్‌తో కలిసి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 28మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, 22మంది



లబ్ధిదారులకు సిఎం సహాయనిధి చెక్కులు అందజేయడం జరిగిందన్నారు. అనంతరం మండలంలోని సీతంపేట గ్రామ పంచాయతీలోని అంకన్నగూడెంలో ప్రమాదవశాత్తు బావిలో పడి మృతిచెందిన పెండకట్ల అశోక్ కుటుంబ సభ్యులను సర్పంచ్ గుగులోతు వీర్యనాయక్‌లతో కలిసి పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, ఎంపిడివో మంగమ్మ, వడ్లమూడి దుర్గాప్రసాద్, మండలపార్టీ అధ్యక్షుడు రామారావు, జిల్లానాయకులు వెంకటరెడ్డి, సర్పంచ్‌లు గంగావత్ రాంసింగ్ నాయక్, భూక్య రాంసింగ్‌నాయక్, మోతిలాల్, భద్రునాయక్, అనిత, రమ్య, ఉమ, వీరన్న, సరోజ, ప్రమీల, నాగరాజు, పంచాయతీ కార్యదర్శి బానోత్ రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

# ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడు కిషన్‌నాయక్

**-పూర్వ విద్యార్థిని కుటుంబానికి 50కేజిల బియ్యం అందజేత**

మహబూబాబాద్ టౌన్,జనవరి17,ప్రభాతవార్త:



తెలంగాణ గిరిజన సామాజిక చైతన్య వేధిక అధ్యక్షులు, విశ్రాంత ఉపాధ్యాయుడు గుగులోతు కిషన్‌నాయక్ శనివారం పూర్వ విద్యార్థిని కుటుంబానికి 50కేజిల బియ్యం అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితె విశ్రాంత ఉపాధ్యాయుడు కిషన్‌నాయక్ మండలంలోని అనంతారం పాఠశాలలో బోధించే సమయంలో చదువు నేర్చుకున్న పూర్వ విద్యార్థిని కళ్యాణి పేదరికంలో ఉండడంతో విషయం తెలుసుకున్న కిషన్‌నాయక్ 50కేజిల బియ్యాన్ని అందజేశారు. సమాజంలో ఎవరు ఆపదలో ఉన్నా స్వచ్ఛందంగా వెళ్లి వారిని ఆదుకోవడంలో ముందువరుసలో ఉంటాడు. బీద విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లు, దుస్తులు, పెన్నులు, ఇతర విద్యా సామాగ్రి నిరంతరం పంపిణీ చేస్తునే ఉంటారు. అంబేద్కర్ భావజాలాన్ని పునికిపుచ్చుకొని పేదరికంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటారనడంలో సందేహంలేదు. ఆపదలో ఆదుకునే ఆపద్భాందవుడు కిషన్‌నాయక్ అని వారు ఇలాంటి సేవలు మరెన్నో చేయాలని పలువురు కొనియాడారు.

# వ్యవసాయ పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలి

**-జిల్లా వ్యవసాయ అధికారిణి బి.సరిత**

మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి17,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న వివిధ పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి బి.సరిత తెలిపారు. శనివారం జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. రైతులకు పథకాల ద్వారా లబ్ధి చేకూరే విధంగా చూడాలన్నారు. రైతుభీమా, వ్యవసాయ యాంత్రీకరణ, పిఎం కిసాన్ పథకాలపై మండలాల వారిగా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏలు శ్రీనివాసరావు, విజయ్‌కుమార్, మహబూబాబాద్ మండల ఏవో తిరుపతిరెడ్డి, ఆయా మండలాల వ్యవసాయ అధికారులు, టెక్నికల్ అధికారులు పాల్గొన్నారు.

# పర్వతగిరిలో ఎరువుల విక్రయ కేంద్రం ఏర్పాటు

మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి17:



మహబూబాబాద్ మండలంలోని పర్వతగిరి గ్రామంలో వ్యవసాయ శాఖ మంజూరు చేసిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎరువుల విక్రయ కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ చల్లా అనితవెంకటేశ్వర్లు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మండలంలో రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందవద్దని తెలిపారు. రైతులు ఇబ్బందులు పడకుండా పర్వతగిరి గ్రామంలో, ఈదులపూసపల్లి గ్రామంలో ఎరువుల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. మండలంలో మొక్కజొన్న, మిర్చి, వరి పంటల సాగు చేయడం జరుగుతుందని వీటికి కావాల్సిన యూరియాను తగిన మోతాదులో ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో ప్రమోద్‌కుమార్, రైతులు, వార్డు సభ్యులు, జిపిఓ పాల్గొన్నారు.

# మన ఊరి మన బడి పాఠశాలకు తాళం వేసిన కాంట్రాక్టర్

చిన్నగూడూరు,జనవరి17,ప్రభాతవార్త:



మన ఊరు-మన బడి పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం నూతన భవనాల నిర్మాణం, కుర్చీలు, ఇతర సదుపాయాలు 2022లో కాంట్రాక్టర్‌లు నిర్మించారు. ప్రభుత్వం మారడంతో సదరు కాంట్రాక్టర్ అనేకసార్లు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ, అధికారుల చుట్టూ తిరిగిన ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతఓ అప్పులకు వడ్డీలు పెరుగుతున్నాయని కాంట్రాక్టర్ శనివారం పాఠశాలకు తాళం వేశారు. పిల్లల చదువులకు అంతరాయం కలుగుతుందని మండల విద్యాశాఖ అధికారి రవికుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లలిత, బిల్లుల చెల్లింపు విషయం జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్తామని హామి ఇవ్వడంతో తాళం తీశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి బిల్లులు చెల్లించాలని కాంట్రాక్టర్‌లు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# వార్త క్యాలెండర్ ఆవిష్కరణ

మహబూబాబాద్ టౌన్,జనవరి17,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా రెవెన్యూ అధనపు కలెక్టర్ కె.అనిల్‌కుమార్ చేతుల మీదుగా వార్త దినపత్రిక క్యాలెండర్‌ను జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో జిల్లా బ్యూరో ఆకుల రమేష్ ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారదిలా ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో , జిల్లా పట్టుపరిశ్రమ అధికారి మరియన్న, డిపిఆర్‌వో రాజేంద్రప్రసాద్, టౌన్ రిపోర్టర్ సుధీర్, ముఖేష్ పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్ సస్పెన్షన్ ఎత్తివేత

బయ్యారం,జనవరి17,ప్రభాతవార్త:



ఇల్లందు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకుపల్లి నరేందర్‌ని పలు కారణాల రిత్యా అధ్యక్ష బాధ్యతల నుండి నరేందర్‌ను గతంలో సస్పెండ్ చేస్తూ తెలంగాణ యూత్ కాగ్రెస్ సెక్రటరీ ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. తెలంగాణ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ జారీ చేసిన షోకాజ్ నోటీస్‌కి నరేందర్ ఇచ్చిన వివరణ సంతృప్తి చెంది ఎలాంటి తప్పు జరుగలేదని నిర్ణయానికి వచ్చిన తెలంగాణ ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ నల్గొండ, ఖమ్మం, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం ఇంచార్జ్ పొన్నం తరుణ్ సస్పెన్షన్ ఎత్తివేత ప్రకటన విడుదల చేసినట్లు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్ శనివారం మీడియాకు తెలిపారు.

# కళ్యాణలక్ష్మి, సిఎం సహాయనిధి చెక్కుల పంపిణి

చిన్నగూడూరు,జనవరి17,ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం ప్రాంగాణంలో కళ్యాణలక్ష్మి, సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహించగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామిలను అప్పులు చేయకుండా అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు మంచి భవిష్యత్తు ఉందని ప్రజలు మెచ్చే విధంగా అంకితభావంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు సంపత్‌కుమార్, ఎంపిడివో సుజాత, సీనియర్ నాయకులు రంగారెడ్డి, మురళీధర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు, నగేష్, గుండంరాజుపల్లి సర్పంచ్ గునిగంటి కమలాకర్, ఆయా గ్రామాల నుండి వచ్చిన లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఈజిఎస్ కింద సీసీరోడ్ల పనులకు శంకుస్థాపన

బయ్యారం,జనవరి17,ప్రభాతవార్త:



బయ్యారం మండల కేంద్రంలోని 13వ వార్డు, 14వ వార్డు పరిధిలో ఎన్ఆర్ఈజిఎస్ కింద సిసి రోడ్డు పనులకు రూ.10లక్షలు మంజూరు అయినట్లు బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్ తెలిపారు. శనివారం సిసిరోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఉప సర్పంచ్ ఏనుగుల ఉమ, 13వ వార్డు సభ్యులు బందెల కళింగరెడ్డి, 14వ వార్డు సభ్యులు పెద్దినేని శాంత, వెంకటేశ్వరరావు, వీరారెడ్డి, రేలాగిరెడ్డి, నాయిని శ్రీనివాస్‌రెడ్డి, సోమిరెడ్డి, సతీష్, నీలమ్మ, శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతిపై వెళ్లిన లక్ష్మినారయణ

బయ్యారం,జనవరి17,ప్రభాతవార్త:



బయ్యారం మండల తహశీల్దారు కార్యాలయంలో గత మూడు సంవత్సరాలుగా జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న పెసర లక్ష్మినారాయణ ఇటీవల సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొంది రిలీవ్ అయినట్లు మండల తహశీల్దారు నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో నిబద్ధతగా తమ విధులు నిర్వహించిన జూనియర్ అసిస్టెంట్ లక్ష్మినారాయణకు మండల తహశీల్దారు కార్యాలయ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. గ్రామ పరిపాలన అధికారులు, సీనియర్ అసిస్టెంట్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందచేత

*ఇనుగుర్తి, జనవరి 17, ప్రభాత వార్త:*

ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన వృద్ధురాలు బేతమల్ల పిచ్చమ్మ (80) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకుని శనివారం నాడు



బీజేపీ ఇనుగుర్తి మండల అధ్యక్షుడు దుంపల సందీప్ మృతురాలి ఇంటికి వెళ్ళి ఆమె కుమారుడు యాకసాయిలు మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి మృతురాలి చిత్రపటానికి పూసమాసం వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు పోలెపల్లి వెంకటేశ్వర్లు, బీజేపీ నాయకుల వెంట తాజా మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, భారాస గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య, కాలనీ వాసులు ఎర్రం సాగర్, కొరివి కోటి, బేతమల్ల మనోజ్, ఎర్రం ఐలయ్య, పచ్చల కళ్యాణ్, మోటమారి సాయి కిరణ్, ఉబ్బని ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి...

*తొర్రూరు జనవరి 17 ప్రభాతవా*

ఆర్టీసీలో పనిచేసి పదవి విరమణ పొందిన ఉద్యోగస్తులకు ఆర్టీసీ సంస్థ ఇవ్వాల్సిన పాత బకాయిలను చెల్లించాలని తొర్రూరు డిపో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గూడేల్లి రామచంద్రయ్య,ప్రధాన కార్యదర్శి పంజాల వెంకన్న గౌడ్ లు కోరారు. ఆర్టీసీ రిటైర్డ్ కార్మికులు శనివారం ఆర్టీసీ డిపో ముందు నిరసన చేసి, డిపో మేనేజర్ పద్మావతికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొర్రూరు డిపోలో వివిధ హోదాలలో పనిచేసి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించి డిపో అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించి ఆర్టీసీ అభివృద్ధికి తోడ్పాటు అందించిన ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. రిటైర్డ్ అయిన తర్వాత 2017 నుండి రావాల్సిన ఆర్ పిఎస్ అరియర్స్ ఇప్పటి వరకు 9 సంవత్సరాల కాలం సెటిల్మెంట్లు సకాలంలో రాక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. 2017 అరియర్స్ 2024 ఏప్రిల్ వరకు రావాల్సిన గ్రాడ్యుటి, లీవ్ ఎన్కొస్మెంట్ డిఫరెన్స్ డబ్బులు చెల్లించలేదని, వీటికి తోడు అరకొర పెనన్ పత్రాలలో కొన్ని సూక్ష్మ లోపాలు ఉన్నాయని, వాటిని ఈపీఎఫ్ఓ వారు తిరస్కరణకు గురిచేసి ఇబ్బందులు పెడుతున్నారని,డీడీలు చెల్లించిన కొందరికి హయ్యర్ పెన్షన్ 20 నెలలు గడిచినను ఇంకా మంజూరు చేయడం లేదని అన్నారు. 201317 వేతన వివరాలు ఈపీఎఫ్ఓకు పంపకుండా పెన్షన్ పెరిగే అవకాశం లేకుండా చేయడం వల్ల పూర్తిగా నష్టపోతున్నామని, ఆర్టీసీ లోన్ రిటైర్డ్ ఉద్యోగులు అప్పులు తీరక అధిక వడ్డీలు చెల్లించలేక ఇబ్బందులు పడి మానసిక వేదన చెందుతూ కాలం వెళ్ళబోచుచున్నామని అన్నారు. పై అధికారులు స్పందించి 21 జనవరి 2026 లోగా చెల్లిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామని లేని పక్షంలో 21 జనవరి 2026 రోజున బకాయిల సాధన కోసం బస్సు భవన్ వద్ద బైటాయింపు కార్యక్రమాన్ని శాంతియుతంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం ట్రెజరర్ కె.వి స్వామి,లేతాకుల సుధాకర్ రెడ్డి, ముఖ్య సలహాదారులు డివి స్వామి,ఏడిసి కె.ఎల్లయ్య, ప్రభాకర్,విశ్రాంత ఉద్యోగులు బీవీ భద్రయ్య, ఎంవిఎం రావు,ఏఎస్ రెడ్డి, శంకర్, కె.వి.రెడ్డి,పుల్లయ్య, రమేష్, 70 మంది ఆర్టిసి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో జనసేన జెండాను ఎగురవేస్తాం...

*తొర్రూరు జనవరి 17 ప్రభాతవార్తా*

నున్న మున్సిపల్ ఎన్నికల్లో తొర్రూరు మున్సిపాలిటీపై జనసేన పార్టీ జెండాను ఎగిరేస్తామని జనసేన పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ వెల్తూరి నగేష్ అన్నారు. శనివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ



సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి నగేష్ మాట్లాడుతూ జన సేన పార్టీ అధినేత, ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు పాలకుర్తి నియోజకవర్గంలో ప్రతి గడపకు తీసుకెళ్లడానికి నిరంతరం పనిచేస్తానని, యువత జనసేన పార్టీ వైపు చూస్తున్నారన్నారు. తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో 16 వార్డుల్లో జన సేన పార్టీ పక్షాన బరిలో ఉంటారని తెలిపారు. జనసేన పార్టీ అంటేనే ప్రజా సమస్యలపై పోరాడటానికి పుట్టిందని అధినేత పవన్ కళ్యాణ్ కు పార్టీ కంటే ప్రజలే ముఖ్యమని, అలాంటి గొప్ప నాయకుడి నాయకత్వంలోయువత పనిచేయడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు జనసేన పార్టీకి అండగా నిలిచి జనసేన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో తొర్రూరు పట్టణ నాయకులు గాడి పెల్లి సంతోష్, మహేందర్, లక్ష్మణ్, సాయిరాం, సునీల్, యోగేష్, నగేష్, అజయ్, సాయి పాల్గొన్నరు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలి

### ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి సమ్మయ్య గౌడ్

*నరసింహుల పేట జనవరి 17 ప్రభాతవార్త*

ఎన్నికలలో గత ఎన్నికలలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సమ్మెట సమ్మయ్య గౌడ్ అన్నారు శనివారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమకాలకు ఇచ్చిన సమస్యలను అమలు పరచాలని నిరసిస్తూ జిల్లా కేంద్రంలో రాష్ట్ర అధ్యక్షుడు సీమ సీనన్న పిలుపుమేరకు జిల్లా కేంద్రానికి తరలి వెళ్లినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు కాజా వెంకన్న ఉపేందర్ పాల్గొన్నారు.



## తొర్రూరు వార్త

## మృతుడి కుటుంబానికి అండగా బీఆర్ఎస్ నాయకులు

*ఇనుగుర్తి, జనవరి 17, ప్రభాత వార్త:*

ఇనుగుర్తి మండల కేంద్రంలోని వడ్డెర కాలనీ వాసుడైన ఆలకుంట్ల వెంకటయ్య ఇటీవల మరణించగా..ఆ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం నాడు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. మచతుడి పోయేరు దండలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ



సభ్యులను ఓదార్చి..మృతుడి కుమారులైన అలకుంట్ల కుమారస్వామి, కుమార్ మరియు కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసానిచ్చి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి, గండు నాగన్న, మాజీ ఉప సర్పంచ్ గుండ్రపల్లి దేవేందర్, గుండ్రపల్లి రవీందర్, ఒర్సు కొమురయ్య, శివరాత్రి ఎల్లేష్, వల్లెపు రాజు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద భాదితులను పరామర్శించిన సర్పంచ్ కుమార్

### ప్రమాదంలో మరణించిన శివమణి మృతదేహానికి నివాళులర్పించిన సర్పంచ్, కాంగ్రేస్ నాయకులు

*ఇనుగుర్తి, జనవరి 17, ప్రభాతవార్త:*

మేచరాజుపల్లి గ్రామానికి వెళ్ళే మార్గంలో జరిగిన రోడ్డుప్రమాదంలో మృతిచెందిన సంగెం శివమణి మృత దేహాన్ని మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్ లోనీ మార్చురి యందు ఇనుగుర్తి గ్రామ సర్పంచ్ తమ్మడపల్లి కుమార్, కాంగ్రేస్ పార్టీ మండల నాయకులతో కలిసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదే రోడ్డు ప్రమాదంలో క్షతగాత్రులైన సంగెమహేందర్, నాంపల్లి అజయ్ లను పరామర్శించి వారి కుటుంబాలకు ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. అన్ని విధాలా అండగా ఉంటామని తెలియజేశారు. సర్పంచ్ కుమార్ మాట్లాడుతూ.. దైవ దర్శనానికి వెళ్ళి వస్తూ.. ప్రమాదంలో యువకుడు మరణించడం భాదాకరమన్నారు. చేతికి అందిన కొడుకుచేజారిపోతే ఆ పుత్రశోకం తీవ్ర బాధాకరమని కుటుంబ సభ్యలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ.. యువత పోలీస్ మరియు రవాణా శాఖ నియమాలు పాటిస్తూ.. ప్రయాణాలలో హెల్మెట్ ధరించి ప్రమాదాలను నియంత్రించాలని పిసుపునిచ్చారు.. సర్పంచ్ వెంట ఇనుగుర్తి



మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, గ్రామ పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి చిన్నాలకట్టయ్య లు ఉన్నారు.

## ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### అక్రమ ఇసుకను అరికట్టండి

### డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్

*నర్సింహులపేట జనవరి 17 ప్రభాతవార్త*

ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యం అని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ కళ్యాణ లక్ష్మి ్మ సీఎంఆర్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన హామీల మేరకు ప్రతి హామీని అమలుపరచి ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని దీనిలో భాగంగా ఇచ్చిన హామీల మేరకు రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ పంట పెట్టుబడి కోసం పంట పెట్టుబడి సాయం వ్యవసాయ బావులకు ఉచిత కరెంట్ రైతు పండించిన సన్న రకం వరికి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ మహిళలకు ఉచిత బస్ ప్రయాణం 200 యూనిట్ల గృహ ఉచిత కరెంట్ సబ్సిడీపై గ్యాస్ ఇలా ప్రజాసంక్షేమ పథకాలతో పాటు గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దును జరుగుతుందని గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో కేవలం టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం దీనికి విరుద్ధంగా ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని కేవలం ఎన్నికల అప్పుడు మాత్రమే రాజకీయ ఉండాలని ఎన్నికల అనంతరం ప్రజల సంక్షేమం కోసం ఎలాంటి రాజకీయ కోణం చూడకుండా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను నిరుపేదలకు అందించేందుకు ప్రజాప్రతిని కృషి చేయాలని నూతన సర్పంచులకు ఎమ్మెల్యే సూచించారు అనంతరం కల్యాణ లక్ష్మి ్మ సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఇసుకను అరికట్టండి మండలంలోని ఆకేరువాగు ప్రాంతమైన జయపురం ముంగిమడుగు రామన్నగూడెం కౌసల్య దేవి పల్లి అక్కిరాల ప్రాంతాల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నారని ఇదే కాకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వేలంపాట నిర్వహించి ఇసుకను అమ్ముకుంటున్నారని దీనిని తక్షణమే నియంత్రించాలని ఎమ్మెల్యే రామచంద్రనాయక్ అధికారులకు సూచించారు ప్రభుత్వం ఇందిరమ్మ లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా తక్కువ ధరకు ఇసుకను గృహ అవసరాలకు అందించేందుకు ప్రజా ప్రతినిధులు అధికారులు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్ బాబు , ఎంపీడీవో రాధిక మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ సర్పంచులు పుప్పాల రవీందర్ యాకయ్య రాజేందర్ బాబురావు లక్ష్మణ్ రఘు కాంగ్రెస్ పార్టీ నాయకులు రామకృష్ణ రఫీ ఖాన్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసీల సమస్యల పై చర్చించి క్యాబినెట్ లో ఆమోదం చేయాలి : తుడుందెబ్బ డిమాండ్.

***కొత్తగూడ జనవరి 17 ప్రభాత వార్త :***

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిన తర్వాత మొట్టమొదటి సారి గా రాష్ట్ర క్యాబ్ నెట్ మీటింగ్ సమ్మక్క, సారలమ్మల యుద్ధ భూమి సన్నిధిలో ఏర్పాటు చేయడం చాలా సంతోషం ప్రభుత్వం కు ఆదివాసీల పక్షాన కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని తుడుందెబ్బ రాష్ట్ర కార్యా నిర్వాహక అధ్యక్షులు ఆగబోయిన రవి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అట్టి క్యాబ్ నెట్ లో ఆదివాసీల సమస్య లకు, డిమాండ్లను పరిష్కారం చూపాలని, మేడారం జాతరకు మూడు రోజులుసెలవులు ప్రకటించాలి ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలిగించాలని, జీ వో నెంబర్ 3 పునరుద్దరణ చేయాలని, లేదా ఆ స్థానంలో కొత్త జీ వో తీసుకవచ్చి చట్టం చేసి ఏజెన్సీ ఆదివాసీ నిరుద్యోగ యువతకు వంద శాతం ఉద్యోగాల కల్పన జరిగే విధంగా రిజర్వేషనలను



కలిపించాలని, ఇందిరమ్మ ఇల్లు ఏజెన్సీ లో ఆదివాసీలకు మాత్రమే 1/70 ని అమలు చేసి మేడారం జాతర ట్రస్ట్ బోర్డ్ లో ఆదివాసీలను నియమిచ్చుటకు ఒక జీ వో ను తీసుకరావాలని, ఉమ్మడి జిల్లాలలో ఏజెన్సీ ఆదివాసీ యూనివర్సిటీలను ఏర్పాటు చేయాలని, ఆదివాసీ ఉద్యోగులకు పి జీ హెచ్ ఎం వరకు 100 శాంతం పదోన్నతి కలిపించాలని, ఆదివాసీల పోడు భూములకు పట్టాలు ఇచ్చి ఆ భూములను రెవిన్యూ భూములుగా పరిగనించి పంట రుణాలు కల్పించాలని, ఐ టీ డీ ఏ లను బలోపేతం చేసి ఆదివాసులకు సంక్షేమ పథ కాలు క్షేత్ర స్థాయిలో అందించాలని ఐ టీ డీ ఏ పాలక మండలి సమావేశాలు ప్రతి మూడు నెలలకు ఒక సారి నిర్వహణ చేయాలని అన్నారు. ఏజెన్సీ డీ ఏస్ సీ ని తక్షణమే ప్రకటించాలని, పేసా చట్టం, ఆర్ ఓ ఫ్ ఆర్ ను ఖచ్చితంగా అమలు చేయాలని, ఈ డిమాండ్ల పట్ల ఎస్టీ రిజర్వేషన్ లో ఎమ్మెల్యే లుగా గెల్చిన ఆదివాసీ ప్రజా ప్రతినిధులు తమ చిత్త శుద్ధిని చాటుకొని ఇకనైనా ఆదివాసీ ప్రజల పక్షాన పోరాటం చేయాలని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సైతం, ఆదివాసీలు అక్కున చేర్చుకొని అండగా నిలబడి, గోదావరి పరివాహక ప్రాంత నియోజక వర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లను గెల్పించి ప్రభుత్వ ఏర్పాటు కు కీలక భూమిక పోషించారనే విషయాన్ని దృష్టిలో ఉంకోని, కేవలం దేవాలయాల అభివృద్దే కాకుండా, ఆదివాసీల జీవన విధానంలో మార్పులు తీసుక వచ్చే దిశగా క్యాబినెట్ లో తీర్మానం చేయాలని అన్నారు. నిండు అసెంబ్లీ సభలో ఆదివాసీ ఎమ్మెల్యే లు ఆయా నియోజకవర్గం లోని ఆదివాసీల సమస్యల పై మాట్లాడక పోవడం విచారంగా ఉందని, కేవలం వెడ్మ బొజ్జు దాదా ఎమ్మెల్యే మాత్రమే ఆదివాసీ గా ఉండడం చాలా సంతోష కరమని మిగతావారు కాకుండ ఉండటం బాధా కరమని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ తెలియచేస్తుందన్నారు.

## ఉమ్మడి కొత్తగూడ మండలాన్ని ములుగు జిల్లాలో కలపాలి

***కొత్తగూడ, జనవరి 17, ప్రభాత వార్త***

ఉమ్మడి కొత్తగూడ మండలాన్ని ములుగు జిల్లాలో కలపాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకటరత్నం విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్ నెరవేరేంతవరకు పోరాటాలు కొనసాగించాలని అన్నారు. కొత్తగూడలో శనివారం వారు మాట్లాడుతూ మేడారం జాతర ప్రారంభనికి విచ్చేస్తూ తొలిసారి రాష్ట్ర క్యాబినెట్ సమావేశం మేడారం లో నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ కి, మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. మేడారంలో జరుగుతున్న క్యాబినెట్ సమావేశంలో 5 వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంత చట్టాలు హక్కులు కాపాడాలని, ఆదివాసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించెందుకు, ఆదివాసీ లకు పోడు భూములకు పట్టాలు ఇచ్చేందుకు తీర్మానించాలన్నారు. ఆదివాసీ నిరుద్యోగుల కోసం స్పెషల్ ఐ టి డీ ఏ, డీ ఎస్ సీ తో పాటు జీ వో 3 ని పునరుద్దరణ చేయాలని, ఐటీడీఏ లో ఉన్న 29 శాఖల జీవో లను చట్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు సువర్ణ పాక వెంకట రత్నం, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పూనెం సందీప్, ప్రధాన కార్యదర్శి మల్లెల సారయ్య , ఇర్ప రవి తుర్స కృష్ణ పాల్గొన్నారు



## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలు

***ఇనుగుర్తి, జనవరి 17, ప్రభాతవార్త:***

ఇనుగుర్తి మండల కేంద్రంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలలో భాగంగా ముగ్గుల పోటీలు, షటిల్, క్యారెమ్ బోర్డు, చెంచా పరుగు పందెం పోటీలు నిర్వహించగా..బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఇనుగుర్తి ఎస్సై గంగారపు కరుణాకర్, స్థానిక సర్పంచ్ తమ్మడపెల్లి కుమార్, ఉపసర్పంచ్ సత్తూరి యాదగిరి, తాజా మాజీ సర్పంచ్




దార్ల రాంమూర్తి, వార్డు సభ్యులు ఎం.డీ నూర్జహన్ రహీమ్, వేముల శ్రీనివాస్, నద్దునూరిప్రశాంత్, గోపాన్ దాస్ కృష్ణ, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న (108 ), మోటమారి వినయ్ సంధ్య, చీదురు రాము, ఎలమద్రి ప్రభాకర్, చెట్టబోయిన క్రాంతి కుమార్ లు పోటీలో గెలుపొందిన వారికి సన్ షైన్ హాస్పిటల్ యాజమాన్యం డా,, వేములపల్లి నరేష్ కుమార్ దంపతులు మరియు తాజా మాజీ సర్పంచ్ దార్ల రాంమూర్తి వారి కుమారుడైన దార్ల చంద్రశేఖర్ జ్ఞాపకార్థం అతిథులకు మెమొంటోస్ అందజేశారు. 11వ వార్డ్ సభ్యులు ఎండీ నూర్జహన్ రహీం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులకు దాదాపు 5 వేల విలువైన క్లబ్ క్యారం బోర్డ్ ను అందజేయడం జరిగినది. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ముఖ్య అతిథుల చేత అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల కుల సంక్షేమ సంఘం నాయకులు మోట మారి యాకసాయిలు, నాగేల్లి వెంకన్న, నాగేల్లి రమేష్, పప్పుల వెంకన్న, వివిద పార్టీల నాయకులు బూర మహేందర్, వెంకయ్యగారి మధు, చిన్నాల కట్టయ్య, ఎనమల యాకయ్య, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ బాధ్యులు భూపతి భరణి, దార్ల భాస్కర్, బేతమల్లమధు, కొరివి కోటి, చిట్టిమల్ల ఆశోక్, బేతమల్ల సురేష్, మోటమారి సాయి కిరణ్, భూపతి సంజీవ, నాగెల్ల పాల్గొన్నారు

## ప్రజావ్యతిరేఖ విధానాలను రద్దుచేయాలని జీపుజాత వ్యవసాయ కార్మీకసంఘం

***నెల్లికుదురు,జనవరి 17, ప్రభాతవార్త***

కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజావ్యతిరేఖ విధానాలు ఉపాధిహామీ,లేబర్‌కోడ్,విద్యుత్ సంస్కరణల బిల్లులను రద్దుచేయాలని వ్యవసాయ కార్మీకసంఘం ఆధ్వర్యంలో చేపట్టిన జీపుజాత శనివారం మండల కేంద్రనకు చేరుకుంది.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మీకసంఘం జిల్లా కార్యదర్శి అలువాల వీరయ్య మాట్లాడుతూ...2025లో ప్రవేశపెట్టిన మహాత్మగాంధీ ఉపాధిహామీ పథకాన్ని పేరుమార్చి రాష్ట్రాలలో ఉపాధి కొల్పొయ్యే విధంగా మోడీ ప్రభుత్వం చట్ట సవరణ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేఖిస్తున్నామని,కేంద్రం ప్రవేశపెట్టిన విద్యుత్ సంస్కరణల వలన రైతులు చిన్న సన్నకారు పరిశ్రమల నిర్వాహాకులు నష్టపోయ్యే ప్రమాధం ఉందన్నారు.కార్మీకుల హక్కులను దెబ్బతీయడం కోసం లేబర్‌కొడ్సు కేంద్ర ప్రభుత్వ సవరణ ఈ బిల్లులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ నెల 19న జిల్లా కేంద్రంలో జరిగే బారీ కార్మీక,కర్షక మేధావుల ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అద్యక్షులు గునిగంటి రాజన్న,సిఐటియు జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి,నెల్లికుదురు మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు,సిఐటియు నాయకులు పెరుమాండ్ల బాబుగౌడ్,రైతు సంఘం నాయకులు పుల్లయ్యలతోపాటు పలువురు పాల్గొన్నారు.






## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ కు అమ్ములు

***గూడూరు, జనవరి 17, ప్రభాతవార్త***



మండలంలోని తీగలవేణి ఉన్నత పాఠశాలకు చెందిన ఆరవ తరగతి విద్యార్థిని జాటోతు అమ్ములు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైంది. ఈనెల 15న మహబూబాబాద్ లో అథ్లెటిక్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపికలో పాల్గొని సబ్ జూనియర్ 60 మీటర్ల విభాగంలో జిల్లా స్థాయిలో మొదటి స్థానం సంపాదించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల హెచ్ ఎం తెలిపారు. ఈనెల 18న ఆదిలాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో అమ్ములు పాల్గొననున్నట్లు తెలిపారు.

## సిపిఎస్ ను రద్దు చేయాలి

***కొత్తగూడ, జనవరి 17, ప్రభాతవార్త***

ఉద్యోగులు ఉపాధ్యాయులకు శాపంగా పరిణమించిన సిపిఎస్ విధానాన్ని రద్దు పరచాలని పిఆర్సి ని వెంటనే అమలు చేయాలని టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సాంబయ్య డిమాండ్ చేశారు. టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ క్యాలెండర్లను ఆ సంఘం మండల అధ్యక్షుడు తీగల రమేష్ ఆధ్వర్యంలో మండలంలోని పొగుళ్లపల్లి ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులందరికీ వర్తింప చేస్తామని ప్రకటించిన బీమా పథకం వల్ల ఒరిగేదేమీ లేదని, ఈ విధానం ప్రైవేటు బ్యాంకులకు, ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు లబ్ధి చేకూరుస్తుందని అన్నారు. పెరిగిన నిత్యవసరాల ధరలకు అనుగుణంగా వేతన సవరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మూడేళ్ల క్రితం ఇవ్వాల్సిన డి ఏ లను ఇప్పుడు ఇస్తూ వాటిని కానుకలుగా ప్రకటించడం అభ్యంతరకరంగా ఉందని అన్నారు. పెండింగ్ బిల్లులను ఏక మొత్తంగా చెల్లిస్తామన్న వాగ్దానం బుట్ట దాఖలై



ందని, ఉద్యోగ విరమణ పొందిన వారు తాము దాచుకున్న డబ్బులు కూడా సకాలంలో పొందలేని దయనీయ పరిస్థితి ఉందని వాపోయారు. ఇప్పట ికైనా తక్షణమే పిఆర్సి అమలు చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని, పెండ ింగ్ లో ఉన్న అన్ని బిల్లులను ఏక మొత్తంగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం విష్ణువర్ధన్ రావు, మండల ప్రధాన కార్యదర్శి మేడ నరసింహారావు, ఉపాధ్యాయులు సూర్యనారాయణ, భాస్కర్ ,సుమన్, నరసయ్య, చంద్రయ్య, సుధాకర్,రాజ్ కుమార్,భాషామియా, సాంబయ్య,వసంత, శ్రీలత, మాధవి,మదన్మోహన్, భిక్షపతి,జుమ్మిలాల్ పాల్గొన్నారు.

## నైనాలలో జగన్నాథం సాంస్కృతిక కార్యక్రమాలు

### విజేతలకు బహుమతులు అందచేత

***నెల్లికుదురు,జనవరి 17, ప్రభాతవార్త***

మండలంలోని నైనాల గ్రామంలో సంక్రాంతి పర్వధినంను పురష్కరించుకుని పెరమాండ్ల జగన్నాథం జ్ఞాపకార్దంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సవేశానికి ముఖ్య అతిధిగా మహబాద్ బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు ఎదెళ్ళ యాదవ రెడ్డి,విశిష్ట అతిధులుగా గ్రామసర్పంచ్ యాసం సంద్యరమేష్,మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,మండల కాంగ్రేస్ అద్యక్షులు జి.ప్రభాకర్,ఉప సర్పంచ్ పెరుమాండ్ల ఉపేందర్,తిలక్‌బాబు,బాణాల యాకయ్య,నర్సయ్యాలు హాజరై విజేతలకు బహుమతులను అందచేశారు.ఈ కార్యక్రమంలో యాసం



యాకయ్య,పెరుమాండ్ల జగన్,7వ వార్డు సభ్యులు ఆకుల జ్యోతి, తోట రమేష్,రామరాజు,సమ్మయ్య,ఎచ్ అలివేలు,నరేందర్ కుమార్,బొడ్డు రవి,యుగేందర్,నగేష్‌లతోపాటు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా మున్సిపల్ వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-లాటరీ పద్ధతిలో వార్డుల కేటాయింపు...**

**-భూపాలపల్లి మున్సిపాలిటీలో 30వార్డుల రిజర్వేషన్‌లు విడుదల**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో





భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు సంబంధించిన రిజర్వేషన్ల ప్రక్రియను శనివారం ఐడీఓసి కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..30 వార్డులకు గాను ఎస్టీ - 2, ఎస్సి - 6, బిసి - 7, అన్ రిజర్వ్ - 15 స్థానాలు కేటాయించినట్లు తెలిపారు. అలాగే ఎస్టీ వార్డుల్లో 1 మహిళకు, ఎస్సి వార్డుల్లో 3 మహిళలకు, బిసి కేటాయించిన 7 స్థానాల్లో 3 మహిళలకు, అన్ రిజర్వ్ 15 స్థానాల్లో 8 మహిళలకు రిజర్వేషన్లు కేటాయించినట్లు వివరించారు. రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో వీడియో గ్రఫీ మధ్య లాటరీ పద్ధతిలో నిర్వహించామని, ఈ ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా సాగిందని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్క, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## విచారణ చేపట్టకపోతే ధర్నా చేపడతాం

**తప్పుడు కుల ధ్రువీకరణ పత్రంతో సర్పంచ్ గెలుపొందిన మోనికపై చర్యలు తీసుకోవాలి**

**ఎమ్మార్పీఎస్ నాయకులు జెరిపోతుల ఓదేలు**

రేగొండ జనవరి 17 ప్రభాతవార్త :



బీసీ కులానికి చెందిన వ్యక్తి సి కులానికి చెందినట్లు తప్పుడు ధ్రువ పత్రం పొంది ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందని ఆరోపిస్తూ కాంగ్రెస్ నాయకులు గడ్డం సుధాకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జెరిపోతుల ఓదేలు ఎంపీడీవో వెంకటేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. 2025 డిసెంబర్ 11వ తేదీన జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో తుమ్మల కులం బి సి డి కి చెందిన వారణాసి మోనిక ఎస్సీగా ధ్రువపత్రం సంపాదించి ఎన్నికల్లో పోటీ చేసిందని డిసెంబర్ 22న కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీనిపై విచారణ చేసి నిజా నిజాలు పంపించాల్సిన ఉన్నప్పటికీ అధికారులు ఆలస్యం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సాక్షాలను వెలికి తీసి, విచారణ చేపట్టి నిజానిజాలను ఉన్నతాధికాలను పంపించాలని, లేనియెడల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. తప్పుడు కుల ధ్రువీకరణ పత్రం జారీ చేసిన అధికారులపై, తప్పుడు కుల ధ్రువీకరణ పత్రంతో పోటీ చేసిన వారణాసి మోనికపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వారి వెంట ఎమ్మార్పీఎస్ నాయకులు కోలేపాక మనోజ్ కుమార్, గడ్డం సంజీవ్, కోలేపాక సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో నర్సింగాపూర్ కోమటికుంటకు జలకళ

**-దేవదూల నీటిని విడుదల చేసిన నర్సింగాపూర్ సర్పంచ్ ఎన్నం సునీత-నరేష్**

**-పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు**

మహాముత్తారం, జనవరి 17, ప్రభాతవార్త




జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం నర్సింగాపూర్ గ్రామ రైతుల దశాబ్దాల కల నెరవేరింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవతో గ్రామంలోని 'కోమటికుంట' చెరువుతోకి దేవదూల ఎత్తిపోతల పథకం నీటిని శనివారం విడుదల చేశారు. నర్సింగాపూర్ సర్పంచ్ ఎన్నం సునీత-నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్థులు కలిసి పూజలు నిర్వహించి సాగునీటిని కుంటలోకి వదిలారు. ఈసందర్భంగా పంట పొలాలకు నీరు అందుతుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంపై ప్రత్యేక దృష్టి సారించి సాగునీటి సమస్యను పరిష్కరించిన మంత్రి శ్రీధర్‌బాబుకు నర్సింగాపూర్ గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మహాముత్తారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడవలితో పాటు కాంగ్రెస్ నాయకులు హట్కర్ కిషన్, సందీ సుధాకర్ రెడ్డి, పుల్లారెడ్డి, ఉమ్మల శేఖర్, నీలం రవీందర్, గుడికందుల రాజయ్య, అక్కల కత్తెరసాల, కాల్నేని దేవేందర్, కొర్ల తిరుపతి రెడ్డి, రాగం బాబు, గ్రామస్థులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలి

**ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర**

భూపాలపల్లి, జనవరి 17, ప్రభాతవార్త




త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరవేయడమే ధ్యేయంగా పని చేయాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా భూపాలపల్లి మున్సిపాలిటీ వార్డులలో ఇన్చార్జిలను నియమించి వారికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని భూపాలపల్లి అభివృద్ధి పై కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగట్టాలని సూచించారు. గత బిఆర్ఎస్ పార్టీ పాలనలో ఎటువంటి అభివృద్ధి జరిగింది అనేది ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బిఆర్ఎస్ శ్రేణులు విస్తృతంగా కృషి చేయాలని సూచించారు.

## రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటీలకు దామరకుంట సోషల్ వేల్ఫేర్ విద్యార్థిని ఎంపిక

కాటారం, జనవరి 17, ప్రభాతవార్త



కాటారం మండలంలోని దామరకుంట సోషల్ వేల్ఫేర్ బాలికల పాఠశాల విద్యార్థిని మంతెన శ్రీహర్షిణీ రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటీలకు ఎంపికైనట్లు జిల్లా ఖో-ఖో అసోసియేషన్ అధ్యక్షుడు టి.లక్ష్మణ్, కార్యదర్శి వేల్పుల కుమార్‌లు తెలిపారు. తెలంగాణ ఖో-ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లాలో నేటి నుండి 20 వరకు నిర్వహించనున్న 'రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ ఖో-ఖో ఛాంపియన్‌షిప్-2026'లో శ్రీహర్షిణీ జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహించినున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో శ్రీహర్షిణి అత్యంత ప్రతిభ కనబరిచి, జిల్లా జట్టులో చోటు సంపాదించుకున్నట్లు జిల్లా ఖో-ఖో అసోసియేషన్ అధ్యక్షుడు టి.లక్ష్మణ్, కార్యదర్శి వేల్పుల కుమార్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా దామరకుంట సోషల్ వేల్ఫేర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ నజ్మా, పీడి రాజేశ్వరి, ఉపాధ్యాయ బృందం శ్రీహర్షిణిని అభినందించారు. రాష్ట్రస్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ శ్రీహర్షిణీకి శుభాకాంక్షలు తెలిపారు. క్రీడల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థినిని వారు కొనియాడారు.

## దమ్మూరు కార్యదర్శికి ఘన సన్మానం

**-అభివృద్ధి సేవలకు ప్రజల అభినందన**

పలిమెల, జనవరి 17, ప్రభాతవార్త



దమ్మూరు గ్రామ పంచాయతీ పరిధిలోని తిమ్మేటిగూడెం గ్రామ ప్రజలు పంచాయతీ కార్యదర్శి దుర్గం రాంబాబును ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధికి, పారిశుద్ధ్య నిర్వహణకు, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలుకు, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి గ్రామస్థులు ఈ అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**-కార్యదర్శి సేవలకు ప్రశంసలు..:** ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు మాట్లాడుతూ..కార్యదర్శి దుర్గం రాంబాబు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, తన విధులను అత్యంత నిబద్ధతో నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఆయన చొరవతో గ్రామంలో పారదర్శక పాలన సాధ్యమైందని, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లడంతో ఆయన పాత్ర కీలకమని వారు స్పష్టం చేశారు. ఇటువంటి కార్యక్రమాలు గ్రామంలో సత్సంబంధాలను, పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తాయని వారు అభిప్రాయపడ్డారు. కార్యదర్శి సన్మానం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మట్టి శ్రీరాములు, సత్యం బాబు, బాబురావు, ఇతర గ్రామ పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నిబంధనల పై విద్యార్థులకు అవగాహన

చిట్యాల, జనవరి 17 ప్రభాతవార్త :



రోడ్డు భద్రత నియమాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉం డాలని స్థానిక సీఐ దగ్గు మల్లేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షే మ గురుకుల పాఠశాల( వెలుగు) లో రోడ్డు భద్రతపై అరైవ్, అలైవ్‌పై అవగాహన, ముగ్గుల పోటీ లను నిర్వహించారు.అనంత రం జరిగిన సమావేశంలో సిఐ మాట్లాడుతూ ,ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నిబంధనల పట్ల అవ గాహన కలిగి ఉండాలని, వాటిని తూచా తప్పకుండా పాటిస్తూ, క్రమ శిక్షణతో కూడిన ప్రయా ణం చేసి ప్రాణాలను రక్షి ంచుకోవాలని పేర్కొ న్నారు. విద్యా ర్థులు కేవలం తామే కాకుండా, తమ కుటుం బ సభ్యులకు, తల్లిదండ్రులకు ,రోడ్డు భద్రత, హెల్మెట్ ప్రాధా న్యతను వివరించాలని కోరారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు , ఉపాధ్యాయులకు బహు మతు లను అందజేశారు.ఈ కార్యక్ర మంలో ఎస్సై జి శ్రావణ్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ గోల్కొండ భిక్షపతి, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు , పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాయపర్తి ప్రభాతవార్త జనవరి 17**

గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి గారి ఆదేశాల మేరకు. ఈ రోజు రాయపర్తి మండల, మోరిపిరాల గ్రామలో. కాంగ్రెస్ పార్టీ నాయకులు నాలి కుమార్, వెంకన్న తల్లి గారైన నాలి సుగుణమ్మ ఇటీవల ఆనారోగ్యంతో మరణించగా, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు బియ్యం అందిచి, కుటుంబ సభ్యులనూ పరామర్శించినా. రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టఅధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో. గ్రామ సర్పంచ్ పెద్దగొని నాగరాజు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ మండల ముఖ్య నాయకులు రెంటాలా గోవర్ధన్ రేడ్డీ, మందాటి సుదర్శన్ రేడ్డి ,బాలు నాయక్ తండా సర్పంచ్ భూక్యా సమ్మయ్య ,మండల పార్టీ యూత్ అధ్యక్షుడు బొమ్మెరా కళ్యాణ్ రాయపర్తి టౌన్ ఉపసర్పంచ్ మచ్చ రమేష్, భాస్కర్ ,యూత్ నాయకులు చెడుపాక వెంకట్, నేతవత్ అశోక్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే,నాయిని.రాజేందర్ రెడ్డిని కలిసిన రైల్వే సంఘ్ నేతలు



**కాజిపేట్ జనవరి17(ప్రభాతవార్త)**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, నాయిని. రాజేందర్ రెడ్డిని శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాజీపేట రైల్వే విశ్రాంత ఉద్యోగుల సంఘ్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘ్ ప్రతినిధులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 20వ తేదీన రైల్వే విశ్రాంత సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వార్షికోత్సవ వేడుకలు నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఎమ్మెల్యేను వారు ఆహ్వానించారు. దీనికి సంబంధించిన అధికారిక ఆహ్వాన పత్రికను కూడా అందజేశారు. సంఘ్ నాయకుల విన్నపానికి ఎమ్మెల్యే, నాయిని. రాజేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. రైల్వే విశ్రాంత ఉద్యోగుల సమస్యలు, సంక్షేమం పట్ల ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 62వ డివిజన్ కార్పొరేటర్, జక్కుల. రవీందర్ యాదవ్, రైల్వే సంఘ్ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కృష్ణ మూర్తి, కార్యదర్శి సుధాకర్ రావు, కోశాధికారి, చంద్రమోహన్, ఉపాధ్యక్షులు, నాగేష్, కుమారస్వామి, భాస్కర్ ,ఉప కార్యదర్శిలు దేవదాస్, బాబూరాజ్, ప్రసాద్, డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు ముఖ్య నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం

.శాయంపేట, జనవరి 17, (ప్రభాతవార్త):రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన కార్యక్రమంలో భాగంగా జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను శనివారం శాయంపేట పోలీసులు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సీఐ పి. రంజిత్ రావు, ఎస్సై జక్కుల పరమేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల, పాఠశాలలో విద్యార్థినులకు డ్రాయింగ్, వ్యాస రచన, అలాగే కాట్రపల్లి గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రహదారి భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలను నివారించుకోవాలని అధికారులు విద్యార్థులకు, ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హన్మకొండ పట్టణం లో జనవరి 19 న జరిగే వేమన జయంతి వేడుకకు ఆహ్వానం

**జనవరి 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



జనవరి 19న హనుమకొండ పట్టణంలో వేమన జయంతికి ఆహ్వాన పత్రిక అందజేసినట్లు ప్రబోధా సేవ సమితి అధ్యక్షుడు వెంకటచార్యులు తెలియజేశారు. శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులు తో హన్మకొండ పట్టణంలో ఫేస్ 2, ఎలైట్ స్కూల్ వెనుక నుండి వేమన భగవాన్ ఊరు ఎరిగింపు జరుగును అని అన్నారు. ఈ కార్యక్రమం నకు సంబంధించి వేమన భగవాన్ వేడుకల ఆహ్వాన పత్రికలను, కర పత్రాలను హనుమకొండ వెంకటేశ్వర కాలనీ లో స్థానిక ప్రజలకు అందజేసి ఆహ్వానం పలకడం జరిగింది అని అన్నారు. ఆహ్వానం అందినందుకు సంతోషంగా స్పందించారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక జమ్మికుంట కమిటీ, మహబూబాబాద్ కమిటీ, చేర్యాల కమిటీ, తక్కశిల కమిటీ, కోదాడ కమిటీ ల సభ్యులు, కృష్ణవేణి , విజయలలిత, సంయుక్త, సుష్మ, శ్రీలత , స్రవంతి పాపక్క , సారమ్మ , ధన్వికరవి , రేఖ, హేమలత , హేమశ్రీ, స్వరూప , అనూష , ప్రేమలత ,కార్తీక్ శ్రీ సాయి, సైదాని, భావన ,హారిక, శశికాంత్ , రాజు, పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**



గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ , రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు సంబంధిత శాఖల అధికారులనుఆదేశించారు. శనివారం తన ఛాంబర్‌లో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేడుకల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనిర్వహించనున్నందున, వేదిక ఏర్పాట్లు, వీఐపీలు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఆహ్వానితుల కోసం సౌకర్యవంతమైన సీటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రొటోకాల్ నిబంధనల మేరకు అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావనను పెంపొందించేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో శోభారాణి, జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామలింగం, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ అధికారి జగన్మోహన్ ప్రసాద్ వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీవార్డుల,రిజర్వేషన్

**సూర్యాపేట, జనవరి 17, ప్రభాతవార్త:**

జిల్లా సమీకృత కార్యాలయ సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరి మున్సిపాలిటీల పరిధిలోని 141 వార్డులకు ఆయన రిజర్వేషన్ ప్రక్రియను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీల్లో ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు వార్డుల వారీగా రిజర్వేషన్లు కేటాయించామని గత ఎన్నికల రిజర్వేషన్ , ఎస్ టి, ఎస్ సి, బి సి జనాభా లెక్కలు, రొటేషన్ విధానం వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు అస్కారం లేకుండా రాజకీయ పార్టీ ప్రతినిధుల మధ్య రిజర్వేషన్లను పారదర్శకంగా ప్రకటించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కే సీతారామారావు, మున్సిపల్ కమిషనర్లు హన్మంతరెడ్డి, రమాదేవి, శ్రీనివాస్ రెడ్డి, ఆశోక్ రెడ్డి, మున్వర్ పాషా, రాజకీయ పార్టీ ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, హాజరయ్యారు.

## శిక్షణ తరగతులకు ప్రతి ఒక్క సర్పంచు హాజరు కావాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**భువనగిరి రూరల్ జనవరి 17 ప్రభాతవార్త:**



తెలంగాణ పంచాయతీ శాఖ ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా యందు సర్పంచులకు ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేయనైనది. కావున జిల్లాకు సంబంధించిన సర్పంచులు నిర్మిత తేదీలలో ట్రైనింగ్ కు కచ్చితంగా హాజరై విజయవంతం చేయాలని శనివారం జిల్లా కలెక్టర్, జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి హనుమంతరావు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే శిక్షణ తరగతులను పోచంపల్లి మండలం, జలాల్పుర్ గ్రామ పరిధిలోని స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్స్టిట్యూట్ నందు జనవరి19 నుండి 23 వరకు బ్యాచ్ నెంబర్ 1, 2 వలిగొండ, భూదాన్ పోచంపల్లి తుర్కపల్లి, ఫిబ్రవరి 03నుండి 07వరకు బ్యాచ్ 1, 2 బొమ్మలరామారం, అడ్డగూడూరు, ఆలేరు, రామన్నపేట. ఫిబ్రవరి09 నుండి 13 వరకు బ్యాచ్ 1, 2 భువనగిరి, మోత్కూర్, రాజాపేట, యాదగిరిగుట్ట. ఫిబ్రవరి 17 నుండి 21 వరకు బ్యాచ్ 1, 2 బీబీనగర్, చౌటుప్పల్, నారాయణపూర్. ఫిబ్రవరి 24 నుండి 28 వరకు బ్యాచ్ 1 గుండాల, మోటకొండూర్, ఆత్మకూరు. మండలాల సర్పంచులు బ్యాచిల వారిగా హాజరుకావాలని కోరారు.

## ప్రమాదాల నివారణే లక్ష్యంగా 'అరైవ్ అలైవ్'

**మోతె, జనవరి 18 ప్రభాత వార్త.**



.రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత మహా ఉద్యమ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు. శనివారం మోతె మండలంలోని మామిల్లగూడెం గ్రామం వద్ద జాతీయ రహదారిపై ఉన్న రోడ్డు ప్రమాద బ్లాక్ స్పాట్స్ వద్ద వాహనదారులకు, హైవే సిబ్బందికి అవగాహన కల్పించారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్‌గా గుర్తించి, ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టినట్లు చెప్పారు. బ్లాక్ స్పాట్స్‌ను సూచించే సూచిక బోర్డులను గమనించి వాహనాలను నియంత్రణతో నడపాలని సూచించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, సీటు బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దేవేందర్, హైవే రూట్ పెట్రోలింగ్ ఆఫీసర్ నాగరాజు, పోలీస్, హైవే సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.